ఈనాడు
జోగులాంబ గద్వాల

గురువారం 31 ఆగస్టు 2017 | 16 పేజీలు



అయిజ ఎస్సీ కాలనీలో ప్రహరీ నిర్మించకుండా బిల్లు ఎత్తిన శ్మశానవాటిక ఇదే

అయిజ నగర పంచాయతీ కార్యాలయం

అయిజలో దొంగలు పడ్డారు!

- అవినీతి పుట్టగా మారిన నగర పంచాయతీ
- పురపాలక శాఖకు భారీ ఎత్తున ఫిర్యాదులు
- పోలీసుల రంగప్రవేశంతో అక్రమార్కుల్లో గుబులు
- రూ.81.99 లక్షల్లో రూ. 7లక్షల పనులకే దస్త్రాలు
- లోతుగా దర్యాప్తుతో మరిన్ని వెలుగుచూసే అవకాశం

న్యూస్‌టుడే, అయిజ

అయిజ నగర పంచాయతీలో దొంగలు పడ్డారు.. ఇక్కడ అవినీతి, అక్రమాలకు అంతే లేకుండా పోయింది. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు పనులు చేయడం, రికార్డులు సమర్పించకుండానే బిల్లులు తీసుకోవటం తదితరాలతో వ్యవస్థ పూర్తిగా గాడి తప్పింది. సీడీఎంఏ కార్యాలయానికి రాష్ట్రంలోని పురపాలిక, నగర పంచాయతీల నుంచి లేనంతగా అయిజ నగర పంచాయతీపై ఫిర్యాదులు వెళ్లాయి. ఇన్నాళ్లు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించిన అధికారులు ఒక్కసారిగా జూలు విదిలించడంతో అక్రమాల పుట్ట బయటపడింది. మంగళవారం పోలీసులు అక్రమాలకు బాధ్యులుగా ఒక ఏఈ, ముగ్గురు గుత్తేదారులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపటం ఉమ్మడి జిల్లాలో చర్చనీయాంశమైంది. అక్రమార్కుల గుండెల్లో రైల్లు పరిగెత్తిస్తోంది.

అయిజ నగర పంచాయతీలో 2015 నుంచి 2017 వరకు విజిలెన్స్ అధికారులు నాలుగు సార్లు రికార్డులను తనిఖీ నిర్వహించారు. 2015-16 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ. 88.99 లక్షల నిధులు ఖర్చుచేయగా అందులో రూ. 7 లక్షలకే సక్రమంగా రికార్డులు ఉన్నాయి. మిగిలిన రూ. 81.99 లక్షలకు రికార్డులు లేవు. చేసిన పనుల రికార్డులు సక్రమంగా ..మిగతా 3లో



సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి జూపల్లి.. చిత్రంలో మంత్రి లక్ష్మారెడ్డి, జడ్పీఛైర్మన్ బండారి భాస్కర్, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు

అసంపూర్తి పనులపై
అమాత్యుడి ఆగ్రహం

- మిషన్ భగీరథ ప్రగతిపై మంత్రుల సమీక్ష
- ఏజెన్సీలకు బిల్లులు నిలిపివేస్తామని హెచ్చరిక
- ఇంజినీరింగ్ అధికారులదే బాధ్యత : జూపల్లి

వివరాలు 3లో..

పాలమూరు - రంగారెడ్డికి అటవీశాఖ ఆమోదం

7లో..



ఛాయాచిత్రం.. భావం అనంతం

8,9..

విద్యుదుత్పత్తికి సర్వం సిద్ధం

15లో..

EENADU CLASSIFIEDS

AGRIBUSINESS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 355/- చిల్లర ధర రూ॥ 4.15 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Data Entry new projects available with good payout for long term contract. Office setup mandatory with min 5-8 systems ✆ 9849978524.

EDUCATION

B.Ed మరియు D.EL.Ed సీట్లు కలవు. వివరాలకు 9293452413, 7013143717, 7396071297

HEALTH CARE

HEARING AIDS

వినికిడి మిషన్లు, స్పీచ్‌థెరపి మీ వినికిడి శాతానికి తగిన డిజిటల్, ఒరిజినల్ మిషన్లు కంపెనీ ధరలకు లభించును. మహబూబ్‌నగర్, శెట్టి కాంప్లెక్స్ ఎదురుగా ✆ 9676804819.

REAL ESTATE

LAND FOR SALE

9.8 Acres of clear Deed land available in Mahabubnagar main town, Less than 0.5 KM from Collector's office. 60' feet wide road with East facing entrance.2 Acres of slot also can be considered for intersted Parties. Direct Accessibility form main road from East. Cont. 9848636131, 9848623513.Email. tirupatirao.63@gmail.com

0.29 Acres/1400 yards of land available in Mahabubnagar Main Town, less than 0.5 KM form Collectors's Office. 60' feet wide road with East facing entrance. Cont. 9848636131, 9848623513, Email: tirupatirao.63@gmail.com.

0.67 Acres/3400 Yards of land available in Mahabubnagar Main town, Less than 0.5 KM from Collector's office, 60' feet wide road with East facing Entrance, Cont. 9848636131, 9848623513. Email. tirupatirao.63@gmail.com

వనపర్తి జిల్లా, వీపనగండ్ల మం, కల్వారాల గ్రామంలో మామిడి. మోసంబి, సపోట తోటలు మరియు 6ఎకరాల తరిపొలము మొత్తము 22ఎకరాలు, 2బావులు, బోరు మరియు భీమ కెనాల్‌తో సమృద్ధికరమైన నీరు కలిగిన భూమి అమ్మకమునకు కలదు. ఆసక్తి గలవారు సంప్ర॥ ఫోన్: 8008771188.

HOUSE FOR SALE

బాలాజీనగర్ మ.నగర్‌లో ఆంధ్రాబ్యాంక్ వెనుకాల నార్త్ ఫేసింగ్‌లో 20 ఫీట్ల రోడ్డు, పార్కింగ్ సదుపాయం గల 115 గజాల ఇల్లు అమ్మబడును. Cont. 9440683802, 7673945521.

JOBS

AADHAR Enrollment Work: Required Qualified Operators/ Supervisors in A.P & T.S ✆ 9334395471/ 9608247907. Mail: aadhaarutl@gmail.com

Wanted Sales Manager, Accounts Manager, Sparparts Manager, Workshop Manager, Salary 10,000, Exp. 3 Y" in Automobile Industry. Venkatesh TVS, Gadwal, 7386700549.

జీతం: 8000-15000 వరకు ఉచితవసతి భోజనం చదువున్న లేకున్న ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి స్త్రీ/పులకు నర్సింగ్‌కేర్ జాబ్ చూపించబడును. 9966310431/ 9010137634.

S.K.V.R కంపెనీలకు BSC కెమిస్ట్రీ, ITI ఆల్‌ట్రేడ్స్ హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥ వైజర్స్ కావలెను. జీతం: 10,000/- to 17,000/- PM రూం+మీల్స్ సౌకర్యం. ✆ 9705549598/ 9553633437.

7th, 10th, ఇంటర్ (P/F) చదివిన స్త్రీ॥పు॥ లకు మా కంపెనిలో శిక్షణ & ఉద్యోగాలు రూంఫ్రీ, బైక్ కలదు. ఫీజులేదు. Cell: 9866513665, 8008456578.

మీజిల్లాలోని కంపెనీలలో వర్క్ చేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, మేనేజర్స్, ITI (ఆల్ ట్రేడ్స్) వారు కావలెను. జీతం 13 నుండి 16 వేలు, బోనస్ 2 వేలు, రూము+ భోజనం ఫ్రీ. 8886418433.

పార్ట్ / ఫుల్‌టైం (ఇంట్లో ఉంటూ) MLM కంపెనీకి వర్క్‌చేస్తూ వారం వారం అధిక ఆదాయం (నిరుద్యోగులు, గృహిణిలు, విద్యార్థులు) ✆ 7799899869, 8142004925.

ప్రైవేట్ LTD కం॥లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, ఆఫీస్ బాయ్స్, ఇన్‌చార్జ్, హెల్పర్స్ అర్జెంటుగా కావలెను. జీ: 15800/- OTతో అదనం. రూం+ భోజనం ఫ్రీ. Q: 5th - డిగ్రీ. సంప్ర: 8125286478, 7842422290.

No Fee. Hyd లోని ప్రముఖ లిమిటెడ్ కంపెనీలకై హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్ క్యాటరింగ్ బాయ్స్ సూ॥వై॥ కా॥ జీ: 13-18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. చదువు లేకున్నా జాబ్ ✆ 9121910923

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు Sr./Jr. అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 - 18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. Q: 10th to P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7330380732/ 7097722976.

J.J మోటర్స్ టి.వి.యస్ నాగర్‌కర్నూల్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ లేడిస్ & జెన్స్ కావలెను. Salary-ఇన్సెంటివ్ TA+DA. Qua: 10th ఆపై. ✆9985900143, 9985552143.

SSC/Inter P/F అయిన 12 మంది స్త్రీ/పులు మాసంస్థ నందు పనిచేయుటకు అర్జెంటుగా కావలెను. వయస్సు 18-30లోపు జీ॥9600+4000DA+ఫ్రీ రూం. సింధు ప్రమోషన్స్. మ.నగర్. 8341803633, 9963280512.

ప్రముఖ కం॥లో సూ॥వైజర్స్, పాకర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీ॥ 16 వేలు OT తో ఆపైన. రూం + భో ఫ్రీ. Q: 5th ఆపైన. 9014721651, 8142085478

మా సెక్యూరిటీ సంస్థ యందు హైద్రాబాద్‌లో పనిచేయుటకు సెక్యూ॥వైజర్స్, సె॥గార్డ్స్, ఆఫీస్ బాయ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. ✆ 9246663777/ 903001313

అర్జంటుగా కావలెను షంషాబాద్ HYD ఏరియాలలో పనిచేయుటకు క్యాంటిన్ బాయ్స్ హౌస్ కీపర్స్, కార్గో సూ॥వైజర్స్ కావలెను. అర్హత: 10th-డిగ్రీ ఆకర్షణీయమైన జీతం రూం + భోజనం ఫ్రీ నెలకు 19రోజులు డ్యూటీ 96668 77949.

SB ఆర్గానిక్, మన అగ్రిమార్ట్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ఉత్సాహవంతులైన యువకులు కావలెను. డైరెక్ట్ మార్కెటింగ్, డీలర్ మార్కెటింగ్, సంప్ర: SB ఆర్గానిక్, మన అగ్రిమార్ట్స్, అలంపూర్ చౌరస్తా, ఇంటర్వ్యూ తేదీ:3.9.17. Cont. 9908490799

ప్రముఖ కంపెనీలో పని చేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. No age limit, ఫీల్డ్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. జీ॥ 5 to 6 వేలు. Cont. 9515964393

నవత ట్రాన్స్‌పోర్టు జడ్చర్ల నందు పనిచేయుటకు ఇంటర్ లేదా డిగ్రీ అర్హత కలిగి Basic Computer Konwledge కలిగిన లోకల్ అభ్యర్థి కావలెను. Cell 9248017301

FACULTY / TEACHERS

Wanted Teachers III to V E/M. English and EVS. VIII to X T/M Physics and Maths Dayananda Vidyamandir High School, Brahmanawadi, MBNR. 9441301865.

Wanted teachers to teach Hindi and English in CBSE School, Contact with in Tow days Cont. 9985346485.

DRIVERS

VSR టూర్స్ మరియు ట్రావెల్స్‌లో డ్రైవింగ్ చేయుటకు హెవీ లైసెన్స్ అనుభవం గల డ్రైవర్ అర్జెంట్‌గా కావలెను. కావలసిన వారు సంప్ర: 9440790417, 9640778849.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.




ప్రాజెక్టుల నిర్మాణాలకు కాంగ్రెస్ పార్టీ అడ్డుగోడ

ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, న్యూస్‌టుడే : ఉమ్మడి పాలమూరు జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీయే అడ్డుగోడగా నిలుస్తోందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి విమర్శించారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని రహదారులు, భవనాల శాఖ విశ్రాంతి భవనంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటవ్వక ముందు జారీ అయిన జీవోను కాంగ్రెస్ నాయకులు పట్టుకొని ప్రభుత్వం, మంత్రులపై తప్పుడు ఆరోపణలు చేయడం కన్నా చులకన మరొకటి లేదన్నారు. జూరాల ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం కేవలం 6.5 టీఎంసీలేనని, అందులో నుంచి రోజు 2 టీఎంసీలను తీసుకొని పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు పరిధిలో గల 12.35 లక్షల ఎకరాలకు సాగునీరందించలేమని నిపుణులు గ్రహించిన తరవాతే శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీరు తీసుకుపోవడానికి ప్రతిపాదనలు తయారు చేసినట్లు ఆయన చెప్పారు. కేఎల్ఐకు గండి కొట్టి అక్రమంగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అప్పటి మంత్రి చిన్నారెడ్డి వనపర్తికి నీటిని మళ్లించినప్పుడు మీరంతా ఏం చేశారని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాకు సరిపోగా మిగిలిన జలాలనే నల్గొండకు తరలిస్తారని ఆయన చెప్పారు. ప్రస్తుతం కేఎల్ఐ పనులు పూర్తికావచ్చాయని, మరో 5 శాతం పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డితోపాటు ఆ పార్టీకి చెందిన మరికొందరు నాయకులు చదువురాని వ్యక్తుల్లా ప్రాజెక్టులపై అవగాహన లేకుండా అసభ్యకరంగా మాట్లాడటాన్ని మానుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్యే ఏనాడైన కేఎలఐ పనులను చూశారా, న్యాయస్థానాన్ని ఆశ్రయించిన కల్వకుర్తి సమీపంలోని రైతుతో ఎప్పుడైనా మాట్లాడారాఅని ప్రశ్నించారు. రైతుల ప్రయోజనాలను ఆశించి పనులను త్వరగతిన పూర్తి కావడానికి ఓ వైపు ప్రయత్నిస్తుంటే మరోవైపు అధికార పార్టీవారే అడ్డుకొంటున్నారంటూ వక్రభాష్యం చెప్పడం అవివేకమన్నారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలతో పాటు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాల స్థాయిని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెంచే ఆలోచనలో ఉన్నట్లు వివరించారు. ఇక్కడ పుట్టిపెరిగిన మేం ఈ ప్రాంత రైతుల కష్టాలను చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. కృష్ణా జలాలు ఇప్పటికిప్పుడు వేస్తే కేఎల్ఐ 29వ ప్యాకేజీ పరిధిలోకి నీరు తీసుకొస్తామని ఆయన భరోసా ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి, కేఎల్ఐ పనులు పూర్తయ్యేంతవరకు నిద్రపోనన్నారు. ప్రజల్లో ఉనికిని చాటుకోవటానికి కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలను చేయడాన్ని మానుకోవాలని, తెరాస శ్రేణులు వారి అవాస్తవ ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వెల్దండ జడ్పీటీసీ సభ్యురాలు వెంకటమ్మ, ఆ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్, సూర్యప్రకాశ్‌రావు, పీఏసీఎస్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పర్వతాలుగౌడు, సర్పంచులు శ్రీనివాస్‌యాదవ్, నాయకులు బాలాజీ సింగ్, శ్రీనివాస్‌రెడ్డి, భూపతిరెడ్డి, విజయ్ గౌడు, మగ్బుల్, నాయక్ పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి



EENADU MBNR-8008550249





Eenadu, MBNR: 7680070546

ఉపాధి కూలీలకు పస్తులేనా?



ఉపాధి హామీ కింద సేద్యపుకుంట తవ్వుతున్న కూలీలు

మూడు నెలలుగా అందని వేతనాలు

జిల్లావ్యాప్తంగా రూ.7.36 కోట్ల బకాయిలు

తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేదలు

న్యూస్‌టుడే, రాజోలి

పొట్టకూటి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్న పేదలకు ఊరిలోనే పని కల్పించి ఆదుకునేందుకు ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నారు. కానీ రోజూ పూట గడవటమే కష్టమయ్యే కూలీలకు నెలల తరబడి వేతనాలు అందకపోవటంతో వారి కుటుంబాలు పస్తులుండాల్సి వస్తోంది. బిల్లుల చెల్లింపులో జాప్యం హరితహారం కార్యక్రమంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. పనులకు వచ్చేందుకు కూలీలు ముందుకు రావటం లేదు. గతంలో చేసిన పనుల డబ్బులు చెల్లించాలంటూ కూలీలు కార్యాలయాలకు వచ్చి నిరసన తెలుపుతున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లకుండా హరితహారం కోసం గుంతలు తవ్వి మొక్కలు నాటితే అధికారులు చీటీలు చేతికిచ్చి చేతులు దులుపుకొంటున్నారని, వేతనాలు రాకపోతే ఏం తినాలని ప్రశ్నిస్తున్నారు.

జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 12 మండలాలు ఉన్నాయి. 195 పంచాయతీల్లో ఉపాధి పనులు జరుగుతున్నాయి. మొత్తం 1.44 లక్షల కుటుంబాలకు జాబ్‌కార్డులు, 2.17 లక్షల మంది కూలీలు ఉన్నారు. ఇందులో.. ఈ ఏడాది సుమారు 60 శాతానికి పైగా కూలీలు ఉపాధి పనులు చేశారు. మార్చి నుంచి ఆగస్టు వరకు జలనిధి కార్యక్రమం ద్వారా ఇంకుడు గుంతలు, నీటికుంటల నిర్మాణంతో పాటు ముళ్లపొదల తొలగింపు, మట్టి రహదారుల నిర్మాణం, డంపింగ్‌యార్డుల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగాయి. తరువాత హరితహారం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. పనులు చేసిన కూలీలకు జూన్ నుంచి ఆగస్టు వరకు అంటే మూడు నెలలుగా బిల్లులు రాకపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మొత్తంగా జోగులాంబ జిల్లాకు రూ. 7.36 కోట్ల బిల్లులు రావాల్సి ఉంది. ఇందులో జూన్ మాసానికి సంబంధించి రూ. 2కోట్లు, జులైలో రూ. 3.91 కోట్లు, ఆగస్టులో రూ. 1.44 కోట్ల బిల్లులు బకాయిలుగా ఉన్నాయి. ఇందులో అత్యధికంగా ఇటిక్యాల మండలంలో జులై, ఆగస్టు నెలల బిల్లులు రూ. 1.31 కోట్లు, ధరూర్ మండలంలో మూడు నెలలకు రూ.1.10 కోట్ల డబ్బులు కూలీలకు అందాల్సి ఉంది.

మండలాల వారీగా అందాల్సిన బిల్లులు(రూ.లక్షల్లో)

మండలం	జూన్	జులై	ఆగస్టు
అయిజ	22.29	24.43	25.64
అలంపూర్	0	75.28	14.62
ధరూర్	35.75	52.79	22.08
గద్వాల	33.01	32.85	07.39
గట్టు	20.09	46.51	12.94
ఇటిక్యాల	0	110.39	21.07
మల్దకల్	27.26	12.36	0
మానవపాడు	16.68	11.61	9.97
వడ్డేపల్లి	44.31	25.63	30.51
మొత్తం	**200.17**	**391.85**	**144.22**

కూలీల ఖాతాల్లో జమచేస్తాం : ప్రభుత్వం నుంచి ఉపాధి కూలీలకు అందాల్సి వేతనాలు రాలేదు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా రూ. 24 కోట్లకు పైగా బిల్లులు బకాయి ఉన్నాయి. త్వరలో కూలీల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తాం. తపాలా కార్యాలయాలు, బ్యాంకుల ద్వారా అందిరికీ బిల్లులు అందేలా చర్యలు తీసుకుంటాం.

– అనంతరెడ్డి, డీఆర్‌డీవో, జోగులాంబ గద్వాల



రాజోలిలో బిల్లులు రాలేదని నిరసన తెలుపుతున్న కూలీలు

అసంపూర్తి పనులపై అమాత్యుడి ఆగ్రహం

మహబూబ్‌నగర్ : మిషన్ భగీరథ పథకంలో భాగంగా పైపులైన్లు వేసిన తర్వాత మరమ్మతుల పనులు ఎందుకు చేయడం లేదని సంబంధిత అధికారులు, ఏజెన్సీలపై రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసంపూర్తిగా పనులు చేస్తే గుత్తేదారుల బిల్లులను నిలిపివేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు ఏఈ, డీఈ, ఈఈలు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. బుధవారం సాయంత్రం జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డ్క్టా లక్ష్మారెడ్డి, జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ బండారి భాస్కర్, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో కలిసి మిషన్ భగీరథ పనులపై జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతుల పొలాల వద్ద పైపులైన్లు వేసిన తర్వాత తవ్విన మట్టిని అలాగే వదిలేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. మిషన్ భగీరథ పనులకు మరమ్మతుల పనులతో కలిపే అంచనాలు వేశారు కదా.. మరి వాటిని ఎందుకు పూర్తి చేయడం లేదని ఏజెన్సీలను ప్రశ్నించారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు. నాగర్‌కర్నూలు జిల్లాలో 1,629 కిలోమీటర్లకు 1,130 కిలోమీటర్ల మేర పైపులైను పూర్తి అయ్యాయని అధికారులు పేర్కొన్నారు. మిగతా పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారని మంత్రి ప్రశ్నించారు. అక్టోబరులో పూర్తి అవుతాయని అధికారులు సమాధానం ఇచ్చారు. చాలా దూరం పనులు పెండింగులో ఉన్నాయని, వెంటనే పూర్తి చేయాలని జూపల్లి ఆదేశించారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని వాటర్‌గ్రిడ్ పనులు జడ్చర్లలో 70 శాతం, మన్యంకొండలో 75 శాతం, మిగతా ప్రాంతాల్లో 80 శాతం పూర్తి అయ్యాయని జిల్లా ఇంజినీరింగు అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మిగతా పనులను కూడా అక్టోబరు నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో 600 కిలోమీటర్లకు పైగా పైపులైన్లు రెండు నెలల్లో వేయాలని, ఇది సాధ్యం అవుతుందా అని మంత్రి అధికారుల వద్ద అసహనం వ్యక్తం చేశారు. రైల్వే క్రాసింగు వద్ద పనులపై అధికారులు స్పందిస్తూ ఎల్లూరు సెగ్మెంటు పరిధిలో 22 క్రాసింగ్‌ల్లో 14 రైల్వే క్రాసింగుల వద్ద పనులు పూర్తి అయ్యాయని, ఏడుచోట్ల పనులు జరుగుతున్నాయని చెప్పారు. దేవరకద్ర రైల్వే క్రాసింగు వద్ద సమస్య ఉందని చెప్పడంతో మంత్రి జూపల్లి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైల్వే మలుపుల్లో పనులను ఇంకెప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. జాతీయ రహదారుల్లో 32 చోట్ల మిషన్ భగీరథ పనులు పెండింగులో ఉన్నాయని, ఇవన్నీ ఎప్పుడు పూర్తి అవుతాయని విస్మయం వ్యక్తం చేశారు. పనుల్లో ప్రజల నుంచి, రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే మర్యాద ఉండదంటూ అధికారులను, ఏజెన్సీలను తీవ్రంగా హెచ్చరించారు. పైపులైన్లు వేసి మట్టి కప్పి వదిలేయకుండా పూర్తి స్థాయిలో పనులు చేయాల్సిందే అంటూ అధికారులను ఆదేశించారు. సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గ్రామాల్లో పైపులైన్లు వేసిన తర్వాత తవ్విన రోడ్లకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపడతామన్నారు. పొలాల వద్ద పైపులైన్లలో నాలుగు మీటర్ల లోతుగా పైపులు వేస్తున్నామని, రైతులు పంటలు వేసుకున్నా ఇబ్బందులు ఉండవన్నారు. పనులు మొత్తం పూర్తి చేసిన తర్వాతే గుత్తేదారులకు బిల్లులు అందజేస్తామని చెప్పారు. గ్రామాల్లో జనాభా ప్రాతిపదికన మంచినీటి ట్యాంకులు అవసరమైతే సంబంధిత ప్రజాప్రతినిధులతో మాట్లాడి కొత్త ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. డిసెంబరులో పనులన్నింటిని పూర్తి చేసి జనవరి 1వ తేదీ నుంచి ఇంటింటికి తాగునీటిని అందిస్తామని భరోసా ఇచ్చారు. పాలమూరు జిల్లాలో అనుకున్న సమయం లోపు 100 శాతం మిషన్ భగీరథ పనులను పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఆల వెంకటేశ్వరరెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, గువ్వల బాల్‌రాజ్, అంజయ్యయాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూలు, గద్వాల జిల్లాల కలెక్టర్లు శ్రీధర్, రజత్‌కుమార్ సైనీలతోపాటు మిషన్ భగీరథ ఎస్‌ఈలు చెన్నారెడ్డి, జగన్మోహన్, ఇంజినీరింగ్ అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశానికి హాజరైన అధికారులు

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	87–00	90–00
రిటైల్	102–00	105–00
డ్రెస్డ్	143–00	152–00
స్కిన్‌లెస్	168–00	179–00

జిల్లా కేంద్రంలో భారీ వర్షం

గద్వాల కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లా కేంద్రం గద్వాలలో బుధవారం సాయంత్రం 6.30 గంటల నుంచి 7 గంటల వరకు భారీ వర్షం కురిసింది. జూన్ మొదటి వారం నుంచి ప్రారంభమైన వర్షాలు జూన్, జూలైలో ఓ మోస్తరుగా కురిశాయి. ఆగస్టులోనూ మోస్తరుగా వర్షాలు కురుస్తూ మెట్టపంటలను కాపాడాయి తప్ప పొలాలు, వాగుల్లో నీళ్లు పారలేదు. నాలుగు రోజుల కింద మానవపాడు మండలంలో భారీ వర్షం కురిసింది. గద్వాల పట్టణంలో ఒక్కసారిగా అరగంటపాటు కుండపోత వర్షం కురవడంతో రోడ్లు వరదతో ముంచెత్తాయి. దాదాపు 2 సెం.మీ. వర్షం కురిసి ఉండొచ్చని రెవెన్యూ అధికారులు తెలిపారు.

నిరుద్యోగులకు ఉపాధి మార్గాలు చూపాలి : బీఆర్‌ఎస్

గాంధీచౌక్ (గద్వాల), న్యూస్‌టుడే: చదువుకున్న నిరుద్యోగులకు వెంటనే ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించాలని బహుజన రాజ్య సమితి(బీఆర్‌ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు వాల్మీకి డిమాండ్ చేశారు. బుధవారం సమితి జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేక ప్రైవేటు సంస్థలలో సరైన అవకాశాలు దక్కక యువత తీవ్ర ఇబ్బందులు పడుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. డిగ్రీలు, పీజీ పట్టాలు తీసుకున్నవాళ్లు రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఉన్నారన్నారు. తెరాస ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే 30వేలు కూడా భర్తీ చేయలేదన్నారు. కొన్ని ఉద్యోగ ప్రకటనలు కోర్టు కేసులతో ఆగిపోతున్నాయని, ఉద్యోగాల భర్తీని ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందని ఆరోపించారు. పేద, మధ్య తరగతి వర్గాలు ఖర్చుపెట్టి చదివించినా ఉద్యోగాలు, ఉపాధిమార్గాలు లేకపోవటంతో తీవ్ర నిరాశకు గురవుతున్నాయని పేర్కొన్నారు. కొంత మంది ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల ఆశలను నెరవేర్చాలని, లేదంటే నిరుద్యోగుల నిరసనలు, ఆందోళనలను పెద్దఎత్తున ఎదుర్కొక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, సహాయ కార్యదర్శి కృష్ణ, కోశాధికారి కోళ్ల హసేన్ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన శోభాయాత్ర మధ్యాహ్నమే ప్రారంభించాలి

గద్వాల పట్టణం, న్యూస్‌టుడే : జిల్లావ్యాప్తంగా ప్రతిష్ఠించిన వినాయకులను గురువారం నిమజ్జనానికి తరలించే నిర్వాహకులు శోభాయాత్రను మధ్యాహ్నమే ప్రారంభించి రాత్రి 10 గంటల వరకు ముగించాలని గణేశ్ ఉత్సవ సమితి ఛైర్మన్ కిషన్‌రావు, రామాంజనేయులు, రమేశ్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సమితి ఆధ్వర్యంలో పాత బస్టాండు వద్ద స్వాగత వేదిక ఏర్పాటుచేశామని, ఊరేగింపును భక్తిభావంతో నిర్వహించాలన్నారు. వినాయక అలంకరణలను అన్ని కోణాల్లో పరిశీలించి ఉత్తమంగా నిలిచిన వాటికి బహుమతులు అందజేస్తామన్నారు. ఈ ఏడాది వైద్యవిద్యలో ప్రవేశం పొందిన, పదో తరగతిలో రాణించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు కూడా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

అయిజలో దొంగలు పడ్డారు!

(మొదటిపేజీ తరవాయి) లేకపోవడం, మరికొన్ని పనులు చేయకుండానే నిధులు కాజేయటం, కొన్ని పనులు అసంపూర్తిగానే ఉంచి బిల్లులు ఎత్తడం లాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. దీనిపై పోలీసులు రంగంలోకి దిగి ఆరాతీయడంతో అసలు విషయం బయటపడింది. మేజర్ పంచాయతీగా ఉన్న అయిజను నగర పంచాయతీ మార్చిన నేపథ్యంలో నిధుల రాక పెరగగా అక్రమాలు కూడా అదే స్థాయిలో జరిగాయి.

మరికొందరిపై పోలీసుల దృష్టి : నగర పంచాయతీలో అవినీతి, అక్రమాలపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టిసారించారు. ఈనెల 19న నగర పంచాయతీలో అక్రమాలపై ఇన్‌ఛార్జి కమిషనర్, స్థానిక తహశీల్దార్ యాదగిరి ఠాణాలో ఫిర్యాదు చేయడంతో నేరుగా పోలీసులే విచారణ మొదలుపెట్టారు. ప్రస్తుతం అరెస్టు అయిన వారిలో పాలకవర్గంలో ఉన్నవాళ్లు లేరు. అయితే గద్వాల డీఎస్పీ బాలకోటి అక్రమాలకు కారకులైన వారు ఇంకా ఎవరెవరు ఉన్నారనేది విచారిస్తున్నామని తెలిపారు. అందులో అధికారులు, పాలకవర్గ సభ్యులతోపాటు ఎవరున్నా వదిలేదని స్పష్టంచేశారు. బుధవారం ఈదిశగా పోలీసులు మరికొంత మందిపై దృష్టిసారించి ఆరాతీసినట్టు సమాచారం. అక్రమాల్లో పాలకవర్గంలోని వారు కూడా పాలుపంచుకున్నట్లు తెలుస్తోంది. అంటే నలుగురి అరెస్ట్‌తో ఈ వ్యవహారం ఆగదు. దర్యాప్తు ఇంకా ముందుకెళ్లే అవకాశం కనిపిస్తోంది. అధికారులు, ప్రజాప్రతినిధులతోపాటు నాయకుల హస్తం ఉందా అన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు. అక్రమార్కుల్లో ఆందోళన మొదలైంది. కొందరు జిల్లా, రాష్ట్రస్థాయిలో పైరవీలు మొదలుపెట్టినట్లు సమాచారం. ఇందులో ఇంకా ఎంత మందిని అదుపులోకి తీసుకుంటారనే దానిపై చర్చ జరుగుతోంది.

నిధుల మంజూరు ఇలా : అయిజ నగర పంచాయతీకి 2014 జులై 3న పాలకవర్గం ఏర్పడింది. 2014 నుంచి 2017 వరకు నగర పంచాయతీకి 12, 13, 14వ ఆర్థిక సంఘం, సాధారణ నిధులు, ఇంటి పన్నులు, అనుమతులు, మన పట్టణం, మన ప్రణాళిక, స్టాట్ అప్ నిధులు అన్నీ కలిపి రూ. 11 కోట్లు మంజూరయ్యాయి. వీటిలో రూ. 4కోట్ల నిధుల పనులపై సీడీఎంఏకు ఫిర్యాదు చేశారు. ఇప్పటి రూ. 81.99 లక్షల నిధులు రికార్డులు సక్రమంగా లేవని, దుర్వినియోగం జరిగిందని అధికారులు నిర్ధరించారు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు : నగర పంచాయతీ నిధుల దుర్వినియోగం వ్యవహారంపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నడుకుంటాం. ప్రస్తుతానికి నిధుల వినియోగంపై విచారణ కొనసాగుతోంది. విచారణ పూర్తయిన అనంతరం వివరాలు వెల్లడిస్తాం.



– యాదగిరి, అయిజ ఇన్‌ఛార్జి కమిషనర్

అలంపూర్

సెప్టెంబర్ 4న కార్యనిర్వాహక సమావేశం

ఉండవల్లి, న్యూస్‌టుడే : పీఆర్‌టీయూ ఉండవల్లి మండల శాఖ కార్యనిర్వాహక సమావేశాన్ని వచ్చే నెల 04వ తేదీన అలంపూర్ చౌరస్తాలోని కళింగ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీఎన్ వేణుగోపాల్, భగీరథరెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

నదిలోకి నీరొచ్చింది.. తాగునీటిని వదలండి

శాంతినగర్, న్యూస్‌టుడే : తుంగభద్ర నదిలో నీటిప్రవాహం మొదలవడంతో సుంకేసుల బ్యారేజీలోకి నీటి ప్రవాహం ప్రారంభమైంది. ఇకనైనా పూర్తిస్థాయిలో తాగునీటి పథకాల ద్వారా నీటిని గ్రామాలకు అందించాలని ప్రజలు కోరుతున్నారు. నెల రోజులుగా నదిలో ఎలాంటి నీటి ప్రవాహం లేకపోవడంతో పాటు బ్యారేజీలో నీళ్లు అడుగంటడంతో తాగునీటికి తీవ్ర అవస్థ పడాల్సి వచ్చిందని దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామానికి తాగునీటిని అందించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇకనైనా మురుగు మెరుగుపడేనా?

నగరపంచాయతీకి చేరిన 14 వేల చెత్తబుట్టలు



నగరపంచాయతీ భవనంలో నిల్వఉన్న చెత్తబుట్టలు

అయిజ, న్యూస్‌టుడే : అయిజ నగరపంచాయతీకి 14 వేల చెత్తబుట్టలు మంజూరయ్యాయి. నగర పంచాయతీ పరిధిలోని తుపత్రాల, పర్దీపూర్ గ్రామాలలో కలిపి 20 వార్డులు ఉన్నాయి. ఆయా వార్డుల పరిధిలో 6,800 ఇళ్లుండగా కాలనీల్లో చెత్తాచెదారం ఎక్కడబడితే అక్కడ పడేస్తుండటంతో కాలనీలన్నీ అధ్వానంగా తయారవుతున్నాయి. అయిజ కొత్త బస్టాండు వెనుకభాగాన ఉన్న పెద్దవాగు సమీపంలో చెత్త చెదారం పేరుకుపోయింది. వ్యర్థాలన్నీ తెచ్చి ఇక్కడ పడేస్తుండటం ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో నగర పంచాయతీకి 14వేల చెత్తబుట్టలను మంజూరీ చేశారు. ప్రస్తుతం నగరపంచాయతీ పాతభవనంలో వాటిని నిల్వ చేశారు. ఒక్కో ఇంటికి నీలం రంగు బుట్ట, ఆకుపచ్చరంగు బుట్ట ఇలా రెండేసి బుట్టలు పంపిణీ చేస్తారు. ఒకదానిలో తడి చెత్త, ఇంకోదానిలో పొడిచెత్తను వేయాలి. రోజూ సిబ్బంది వచ్చినప్పుడు బుట్టలను తీసుకొచ్చి రిక్షాలో వేయాల్సి ఉంటుంది. బుట్టల పంపిణీతో చెత్తాచెదారం పూర్తిగా తగ్గుతుందని నగర పంచాయతీ అధికారులు భావిస్తున్నారు. త్వరలోనే ఇంటింటికీ బుట్టలను పంపిణీ చేస్తామని ఛైర్‌పర్సన్ రాజేశ్వరి పేర్కొన్నారు.



కొత్తబస్టాండు కాలనీ సమీపంలో చెత్తచెదారం ఇలా..

నగరపంచాయతీ కార్యాలయం మార్పు

అయిజ, న్యూస్‌టుడే : అయిజ నగరపంచాయతీ కార్యాలయాన్ని బుధవారం మార్పు చేశారు. ఇప్పటి వరకు సమాఖ్య భవనంలో నిర్వహించిన కార్యాలయాన్ని మళ్లీ పాతభవనంలోకే మార్పు చేశారు. బుధవారం అధికారులు విధులు నిర్వహించారని ఇన్‌చార్జి కమీషనర్ యాదగిరి పేర్కొన్నారు. గురువారం సిబ్బంది ఉదయం నుంచి సాయంత్రం వరకు దస్త్రాలను బదిలీ చేసే పనిలో నిమగ్నమయ్యారు. పాతభవనం చిన్నగా ఉండటంతో కౌన్సిల్ సభ్యులు పట్టుబట్టి పాతభవనంలోకి మార్పు చేసేలా చొరవ చూపారు. మార్పు చేస్తేనే సర్వసభ్య సమావేశానికి హాజరవుతామని భీష్మించడంతో కార్యాలయం పట్టణ నడిబొడ్డుకు అందరికీ అనుకూలంగా వచ్చినట్లయింది.

సమస్యల పరిష్కారానికి కృషి

అలంపూర్ : అలంపూర్ సబ్‌డివిజన్‌లో 1104 యూనియన్ ఆధ్వర్యంలో నాయకులు ప్రచారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు నరసింహ్మ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 8వ తేదీన జరగబోయే విద్యుత్తు ఎన్నికల్లో 1104 యూనియన్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా కేవలం కార్మికుల సమస్యలపైనే దృష్టి సారించి పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తున్నామన్నారు. ప్రతి విద్యుత్తు ఉద్యోగి టవర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ అశోక్, వర్కింగ్ ప్రసిడెంట్ ఉదయ్‌కిరణ్, అడిషనల్ సెక్రటరీ మద్దిలేటి, కంపెనీ నాయకులు శ్యాలన్న, అలంపూర్ సబ్‌డివిజన్ అధ్యక్షుడు రవి కుమార్, మానవపాడు, అలంపూర్, వడ్డేపల్లి, ఇటిక్యాల, గద్వాల సబ్‌డివిజన్ కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



వీరయ్యశెట్టికి సన్మానం చేసిన వైస్ ఎంపీపీ, సర్పంచులు

కొంకల (శాంతినగర్), న్యూస్‌టుడే : వడ్డేపల్లి మండలపరిధిలోని కొంకలలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన వీరయ్యశెట్టికి బుధవారం వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, సర్పంచి చంద్రశేఖర్‌గౌడు సన్మానం చేశారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.

వరద బాధితులకు ఇళ్ల స్థలాలు పంచాలి

అలంపూర్ పట్టణం : 2009 వరద బాధితులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి పెద్దబాబు డిమాండు చేశారు. బుధవారం అలంపూర్ సీపీఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలు, నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ తరపున భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల గురించి చర్చించారు. అర్హులైన వరద బాధి తులందరికి ప్రభుత్వం రైతులకు పరిహారం ఇచ్చి పట్టణ శివారులో సేకరించిన భూమినే పంచాలన్నారు. నాయకులు ఫరూక్, దావీదు, విజయ్, పిలీప్, ఇలియాజ్, షకీల్, మహమూద్ పాల్గొన్నారు.

సామూహిక సెలవుకు మద్దతు



తహశీల్దారుకు వినతిపత్రం సమర్పిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

ఉండవల్లి, న్యూస్‌టుడే : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తేదీన చేపట్టనున్న సాముహిక సెలవు నిరసన కార్యక్రమానికి పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటస్వామి రెడ్డి, ఉండవల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీఎన్ వేణుగోపాల్, భగీరథరెడ్డి తెలిపారు. అనంతరం తహశీల్దారు మదన్‌మోహన్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక సెలవు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు భూషిరెడ్డి, కతాల్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడిబయటి పిల్లలపై ర్యాలీ

యాపదిన్నె (అయిజ), న్యూస్‌టుడే : మండలంలోని యాపదిన్నెలో బుధవారం బడిబయటి పిల్లల సమస్యపై విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. 15ఏళ్లలోపు పిల్లలను పొలం పనులకు పంపరాదని, వారిని పాఠశాలలకు పంపాలని ర్యాలీలో నినాదాలు చేశారు. అనంతరం ఎంవీ. ఫౌండేషన్ ప్రతినిధులు గ్రామంలో విత్తనపత్తి పొలాల్లో పనిచేస్తున్న పిల్లలను గుర్తించారు. గ్రామశివారులోని పొలాల్లో 15 మంది పిల్లలు బడికి వెళ్లకుండా పొలాల్లో పనిచేస్తున్నట్లు గుర్తించి వారి తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. పిల్లలకు చదువుకునే హక్కు ఉందని, వారిని తప్పకుండా పాఠశాలకు పంపాలని అవగాహన కల్పించారు. పనికి పంపితే పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అలా నాశనం చేసేహక్కు తల్లిదండ్రులకు లేదని మరోసారి ఇలా చేస్తే అధికారులకు చెప్పి చర్యలు తీసుకునేలా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంవీ. ఫౌండేషన్ మండల సమన్వయ కర్త మల్లేశ్, ప్రతినిధులు రజిత, బీచుపల్లి, తిమ్మమ్మ, సరళ, వీరన్న, నరసింహులు, తిరుమలేశ్, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రతి ఒక్కరికి ఎంఆర్ టీకా

అలంపూర్ పట్టణం, న్యూస్‌టుడే : తట్టు, రుబెల్లా టీకాను ప్రతి విద్యార్థి తప్పనిసరిగా చేయించుకోవాలని వైద్యాధికారులు అనురాధ, రాఘవేంద్ర తెలిపారు. పట్టణంలోని పాఠశాలల్లోని విద్యార్థులకు ఎంఆర్ టీకాను వైద్య సిబ్బంది వేశారు. వైద్యఆరోగ్య శాఖ విస్తరణాధికారి లక్ష్మీకాంత్‌యాదవ్, ప్రేమలీల, శ్యామల, సురేఖ, పార్వతమ్మ, మాధవి, మల్లమ్మ, రుద్రమదేవి, హైమావతి, ఏమెలమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ధ్రువపత్రాల పంపిణీ..

అలంపూర్ పట్టణం : అలంపూర్ పట్టణంలో ఎంఆర్ టీకా కార్యక్రమానికి సంబంధించి విద్యార్థులకు ధ్రువపత్రాలను ఎంఈవో అశోక్‌కుమార్ పంపిణీ చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు టీకాలు చేశామని విస్తరణాధికారి లక్ష్మీకాంత్ యాదవ్ తెలిపారు.

గొర్రెలకు టీకాలు

అలంపూర్ పట్టణం, న్యూస్‌టుడే : కాశీపురం గ్రామంలోని గొర్రెలకు టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి డా. పుష్పలత తెలిపారు. మండలంలోని గొర్రెలకు పారుడు రోగం నివారణకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా టీకాలు వేస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వందశాతం మరుగుదొడ్లు నిర్మించాలి



మాట్లాడుతున్న ఈవోఆర్డీ సురేష్‌కుమార్

చిన్నధన్వాడ (రాజోలి), న్యూస్‌టుడే : ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించుకొని గ్రామంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యం పూర్తయ్యేలా ప్రజలంతా సహకరించాలని ఈవోఆర్డీ సురేష్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని చిన్నధన్వాడ గ్రామంలో సర్పంచి జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మరుగుదొడ్ల నిర్మాణాల ప్రాధాన్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం వందశాతం మరుగుదొడ్ల నిర్మాణమే లక్ష్యంగా చిన్నధన్వాడను ఎంపిక చేసిందని, గ్రామానికి మొత్తం 92 మరుగుదొడ్లు మంజూరయ్యాయని, నిర్మించుకున్న వారందరికీ రెండు విడతల్లోనే రూ. 12 వేలు అందజేస్తామన్నారు. అక్టోబర్ 2వ తేదీ నాటికి వందశాతం మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. మరుగుదొడ్లు ఉపయోగించడం వల్ల కలిగే లాభాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం మరుగుదొడ్లు నిర్మించుకున్న 23 మంది లబ్ధిదారులకు రూ. 6వేల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి మదన్‌మోహన్‌రెడ్డి, సోమేష్, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేసిన తర్వాతనే పనులు ప్రారంభించాలి

తుమ్మిళ్ల(రాజోలి), న్యూస్‌టుడే : తుమ్మిళ్లలో ప్రభుత్వం నిర్మించనున్న ఎత్తిపోతల పథకానికి సంబంధించి నిర్వహించే భూమి సర్వేలో రైతులకు న్యాయం చేసిన తరువాతే పనులు ప్రారంభించాలని ఆ గ్రామ రైతులు అధికారులను కోరారు. బుధవారం ఎస్‌డీసీ కిశోర్‌కుమార్, తహశీల్దార్ వరలక్ష్మి ఆధ్వర్యంలో అధికారులు తుమ్మిళ్ల గ్రామంలో పర్యటించి రైతులతో మాట్లాడారు. రైతులకు ఎంతో మేలు చేసే పథకం నిర్మాణానికి రైతులంతా సహకరించాలని అధికారులు కోరారు. తగిన నష్ట పరిహారం ఇచ్చిన తరువాతే పథకం పనులు ప్రారంభించాలన్నారు. ఎకరానికి రూ. 20 లక్షల చొప్పు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే భూమికి భూమి అయినా ఇవ్వాలన్నారు. సాగు చేసిన పంటలు నష్టపోతామని దీనికి పరిహారం అందించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, అంతకు మించి ఇవ్వడం అనేది ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. అధికారులు కల్పించుకొని నష్ట పరిహార సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో డీటి నరేష్, ఆర్డీఎస్ డీఈ శ్రీనివాసులు, ఏఈ శివరాజ్, ఆర్ఐ ప్రశాంత్ గౌడ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న అధికారులు

అలంపూర్

స్వచ్ఛభారత్ అందరి బాధ్యత

ఇటిక్యాల, న్యూస్‌టుడే : స్వచ్ఛ భారత నిర్మాణంలో ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని ఇటిక్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమీర్‌పాషా విద్యార్థులకు సూచించారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛభారత్‌లో సైన్స్ అండ్ టెక్నాలజీ పాత్ర అనే అంశంపై విద్యార్థులకు మండల స్థాయి ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఇటిక్యాల ఉన్నత పాఠశాల విద్యార్థి భూపతి మొదటి స్థానం, హరికృష్ణ రెండో స్థానంలో నిలిచారు. సెప్టెంబర్ 12న జరిగే జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలలో వీరు పాల్గొననున్నట్లు జీహెచ్ఎం తెలిపారు. ఉపాధ్యాయులు బలరాం, కావలి మణ్యం, బీసన్న తదితరులు పాల్గొన్నారు.


బహుమతి అందజేస్తున్న జీహెచ్ఎం

సామర్థ్యాల పెంపునకు చొరవ చూపాలి

చిన్న ఆముదాలపాడు (ఉండవల్లి) : విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. బుధవారం మండల పరిధి చిన్నఅముదాలపాడు మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, మండల కేంద్రంలోని కేజీబీవీ, మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఆంగ్లం విషయంలో విద్యార్థులు వెనుకబడ్డారని ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. హెచ్‌ఎంలు శ్రీధర్, అయ్యస్వామి, ప్రత్యేక అధికారిణి పరిమళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఘనంగా వినాయకుడికి పూజలు


ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూజలు చేస్తున్న దృశ్యం

అలంపూర్, న్యూస్‌టుడే : అలంపూర్ పట్టణ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం వినాయకుడికి ఘనంగా పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు పూజలకు హాజరై తిలకించారు.

విజేతలకు బహుమతి ప్రదానం..

రాజోలి : మండలకేంద్రమైన రాజోలిలో బాల వినాయక బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలిపొందిన విద్యార్థులకు బుధవారం ఎస్సై మధుసూధన్ రెడ్డి బహుమతులను అందజేశారు. వినాయక ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన విద్యార్థులకు అయిదు రోజుల పాటు కబడ్డీ, రింగ్‌బాల్, చెంచాగోలి, స్కిప్పింగ్, కుర్చీలాట, ఖోఖో తదితర పోటీలను నిర్వహించారు. 12 మందికిపైగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. చినానరులను బడి మాన్పించకుండా ఉన్నత చదువులు చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శేఖర్, నాగరాజు, శివ, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.


అలంపూర్ : పూజలు చేస్తున్న యువకులు

అలంపూర్ పట్టణం : పట్టణంలో అంబేద్కర్ కాలనీలో నెలకొల్పిన వినాయకుడికి బుధవారం నిర్వాహకులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవులు రూ. 2,660 విరాళంగా అందజేశారు. వినాయక కమిటీ నాయకులు శ్రీధర్, ప్రకాష్, పవన్, సూరిబాబు, తేజ, సుధాకర్, సురేష్ పాల్గొన్నారు.


పుల్లూరులో శోభాయాత్ర

నిమజ్జన వేడుకలు

ఉండవల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం వినాయకుడి నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పుల్లూరు, ఉండవల్లి, తక్కశిల, శేరుపల్లి, ప్రాగటూరు, శేరుపల్లి గ్రామాల్లో ప్రతిష్ఠించిన విగ్రహాలను నిమజ్జనాల కోసం నిర్వాహకులు సమీపంలోని కృష్ణా, తుంగభద్ర నదులకు ప్రత్యేక వాహనాల్లో తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక ప్రదర్శనల్లో యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఈ వేడుకలను తిలకించేందుకు స్థానికులు ఆసక్తి కనబరిచారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.


రాజోలి : బహుమతి అందజేస్తున్న దృశ్యం

శాంతినగర్ : వడ్డేపల్లి మండలంలోని గ్రామాలలోని వినాయక విగ్రహాలను బుధవారం నిమజ్జనానికి తరలించారు. మధ్యాహ్నం నుంచి విగ్రహాలను ఊరేగింపునకు సిద్ధం చేశారు. ప్రధాన రహదారి వెంట యువత నృత్యాలతో శోభాయాత్ర నిర్వహించారు.

రాజోలి : గణనాథుల ప్రతిమలను నిమజ్జనానికి తరలించారు. మహిళలు, యువతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ట్రాక్టర్లు, ఆటోలపై వినాయకుడి ప్రతిమలను ఉంచి విద్యుత్తు దీపాలు, పూలతో అందంగా అలంకరించారు. డప్పులు, బ్యాండు వాయిద్యాలతో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. రాజోలి శివారులో ఉన్న సుంకేసుల జలాశయంలో నిమజ్జనం చేశారు.

వినాయకా నీకెన్ని కష్టాలొచ్చాయి

బీచుపల్లి (ఇటిక్యాల) : విశేష పూజలందుకున్న వినాయకునికి కష్టాలొచ్చాయి. అయిదు రోజుల పాటు విశేష పూజలందుకున్న వినాయకుడు నిమజ్జనానికి బీచుపల్లికి తరలివచ్చాడు. బీచుపల్లిలోని కృష్ణానదిలో నీటి ప్రవాహం తక్కువగా ఉండటంతో నిమజ్జన కష్టాలు మొదలయ్యాయి. ఇటిక్యాల మండలంతో పాటు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి నిమజ్జనానికి బీచుపల్లికి విగ్రహాలు తరలివచ్చాయి. భక్తిశ్రద్ధలతో కృష్ణానదిలో నిమజ్జనం చేసినా నీటి ప్రవాహం తక్కువగా ఉండటంతో నీటిలో మునగక పైకి తేలియాడుతూ కనిపించాయి. దీంతో భక్తులు ఇదేమి సమస్య అనుకుంటూ వెనుదిరుగుతున్నారు. తొమ్మిది, పదకొండో రోజుల్లో బీచుపల్లికి పెద్దఎత్తున భారీ వినాయకులు తరలిరానుండటంతో మరిన్ని కష్టాలు ఎదురుకానున్నాయి.


కృష్ణానదిలో తేలిన వినాయకులు ఇలా..


రాజోలి: ఊరేగింపులో యువకుల విన్యాసం

వాడీవేడిగా మండల సమావేశం

అయిజ : అయిజ నగరపంచాయతీ సర్వసభ్య సమావేశం బుధవారం వాడీవేడిగా సాగింది. సమావేశానికి 20 మంది సభ్యులు హాజరయ్యారు. సభ ప్రారంభంలోనే సభ్యులంతా సమస్యలపై గళమెత్తారు. నగరపంచాయతీలో నిధులకు సంబంధించి ప్రశ్నించారు. వైస్ ఛైర్మన్ నాగన్నగౌడ్ మాట్లాడుతూ 2016-2017 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిధుల మంజూరు, ఖర్చు, కేటాయింపులు, చేపట్టిన పనులు, మిగులు నిధులు ఎన్ని సభకు వివరించాలని డిమాండు చేశారు. నిధుల వ్యవహారంపై సభ్యులకు పూర్తి సమాచారం ఇవ్వాలని మూడోవార్డు కౌన్సిలర్ జయన్న ప్రశ్నించారు. నిధుల వ్యయం సభకు తెలపాలని సభ్యులంతా కోరడంతో కొద్దిసేపు సభలో గందరగోళం నెలకొంది. ఇన్‌ఛార్జి కమిషనర్ యాదగిరి జోక్యం చేసుకొని వాటన్నింటికి సమాధానం చెప్పేందుకు ఏఈ యూనుస్ సమావేశానికి హాజరు కాలేదన్నారు. అయినా సభ్యులు పట్టుబట్టారు. దీంతో సమావేశాన్ని ప్రస్తుతానికి వాయిదా వేసి తిరిగి సెప్టెంబర్ 7న నిర్వహిస్తామని కమిషనర్ యాదగిరి పేర్కొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వైస్‌ఛైర్మన్ నాగన్నగౌడ్

క్రీడలతో ఉన్నత శిఖరాలకు


క్రీడా దుస్తులను అందజేస్తున్న ఎంఈవో, ఎస్సై

సీటీపాడు (అయిజ), న్యూస్‌టుడే : విద్యార్థులు క్రీడలతోనూ ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ఎస్సై బాల వెంకటరమణ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని సీటీపాడు ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల స్థాయి క్రీడా ఉత్సవాలలో భాగంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే క్రీడలపై ఆసక్తి కనబరచాలన్నారు. జిల్లాలోని 12 మండలాల నుంచి 400 మంది విద్యార్థులు పోటీలకు హాజరవగా ఉన్నత పాఠశాలల స్థాయి పోటీలు నిర్వహించారు. ఎస్సై బాల వెంకటరమణ విద్యార్థులకు క్రీడాదుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల క్రీడల కార్యదర్శి ఆనంద్, ఎంఈవో గిరిధర్, క్రీడల సమన్వయకర్త వ్యాయామ ఉపాధ్యాయుడు మధు, సర్పంచి సత్యారెడ్డి, జీహెచ్ఎం వెంకటేశ్వర్లు, ఎస్ఎంసీ ఛైర్మన్ జార్జి తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే : జిల్లా స్థాయి క్రీడల్లో బాలుర విభాగంలో అయిజ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన జట్టు ప్రథమ బహుమతి, గద్వాల ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం, బాలికల విభాగంలో అయిజ బాలికల ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, ఉండవెల్లి ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచాయని క్రీడల సమన్వయకర్త మధు పేర్కొన్నారు.

నిరసనతో ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న పరమేశ్వర్‌రెడ్డి

అయిజ, న్యూస్‌టుడే : సీపీఎస్ విధానం రద్దుపై సెప్టెంబర్ 1న చేపట్టిన సామూహిక సెలవు, నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దామని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అయిజలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2004 సెప్టెంబర్ 1న ప్రారంభమైన సీపీఎస్ విధానాన్ని ఆనాడే పీఆర్టీయూ వ్యతిరేకించిందని, దిల్లీలో 500 ఉపాధ్యాయులతో నిరసన చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చామని పేర్కొన్నారు. ఉద్యోగుల జీవితాలకు భద్రతలేకుండా చేసిన సీపీఎస్ విధానాన్ని ఎత్తేసే వరకు పోరాటం ఆపేది లేదన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మారెడ్డి, రవి, ఏబేలు, నరసింహులు, రాజ్‌కుమార్, పీఈటీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, జీహెచ్ఎం. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అలంపూర్ పట్టణం : సీపీఎస్ విధానం రద్దు చేయాలని సీపీఎస్ జిల్లా శాఖ గౌరవ అధ్యక్షుడు నాగరాజు డిమాండు చేశారు. బుధవారం ఉపాధ్యాయ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 1న చేపట్టిన ఆందోళన కార్యక్రమం విజయవంతం చేసేందుకు చర్చించి ప్రణాళిక రూపొందించారు. అస్రఫ్ ఉన్నీసా, శ్రీరాములు, మద్దిలేటి, కల్యాణిపాల్గొన్నారు.

సుంకేసులలో స్వల్పంగా పెరిగిన నీటినిల్వ

రాజోలి, న్యూస్‌టుడే : మండలకేంద్రమైన రాజోలి శివారులో ఉన్న సుంకేసుల జలాశయానికి వర్షపు నీటి ప్రవాహం కొనసాగుతోంది. నీటి రాకతో బుధవారం జలాశయంలో నీటినిల్వ స్వల్పంగా పెరిగింది. మంగళవారం 0.72 టీఎంసీల నీరు



డ్యాంలో నీటిమట్టం ఇలా..

నిల్వ ఉండగా, బుధవారం 0.80 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు డ్యాం అధికారులు తెలిపారు. కాగా, జలాశయం మొత్తం నీటినిల్వ సామర్థ్యం 1.20 టీఎంసీలుగా ఉంది. 292.00 మీటర్ల గరిష్ఠస్థాయి నీటిమట్టం ఉండగా, 285.50 మీటర్ల నీటిమట్టం నమోదైందని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం నీటి ప్రవాహం తగ్గిపోయినట్లుగా వారు పేర్కొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి

ఎస్పీ విజయ్‌కుమార్

బీచుపల్లి (ఇటిక్యాల), న్యూస్‌టుడే : బీచుపల్లి వద్ద నిమజ్జన ఏర్పాట్లను ఎస్పీ విజయ్‌కుమార్ బుధవారం పరిశీలించారు. నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి బీచుపల్లికి వినాయకులు తరలిరానుండటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ఉమ్మడి జిల్లా నుంచి భారీ వినాయకులు రానుండటంతో



డీఎస్పీ, సీఐతో కలిసి ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ విజయ్‌కుమార్

తీసుకోవాల్సిన జాగ్రతలపై డీఎస్పీ బాలకోటి, సీఐ సురేష్‌తో చర్చించారు. నీటి ప్రవాహం తక్కువగా ఉండటంతో వినాయకులు నిమజ్జన సమయంలో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉండటంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. భారీ వినాయకుల నిమజ్జనం క్రేన్‌లలోకి పెట్టే సమయంలో సమయం వృథా చేయకుండా నివారించాలని ట్రాఫిక్‌ను నియంత్రించాలన్నారు. అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారు జాము వరకు భారీగా విగ్రహాలు తరలి వస్తాయని వంతెనపై నుంచి వినాయకులను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల ఎస్ఐ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబరు 1న సామూహిక సెలవు మంజూరుకు వినతి

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : జిల్లాలోని సీపీఎస్ ఉద్యోగులందరికీ సెప్టెంబరు 1న సామూహిక సెలవు మంజూరుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) జిల్లా గౌరవ అధ్యక్షుడు రాజేశ్ ఆధ్వర్యంలో సీపీఎస్ ఉద్యోగులు జేసీ శివకుమార్‌నాయుడుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రెసా గౌరవ అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పని చేస్తున్న సీపీఎస్ రెవెన్యూ ఉద్యోగులందరికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1 సెప్టెంబరు 2004లో ప్రవేశ పెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల సామాజిక భద్రత లోపించిందన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు పరిచి 1980 పెన్షన్ రూల్‌ను (పాతపెన్షన్) విధానాన్ని ప్రభుత్వం అందరికీ వర్తింపజేయాలంటూ డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఈ సీపీఎస్ పెన్షన్ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లేందుకు సెప్టెంబరు 1న సామూహిక సెలవు కోరుతున్నామని జేసీకి అందించిన వినతిలో పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహశీల్దారు వెంకట్రామ్‌రెడ్డి, జస్వంత్, సి.పర్వతాలు, యం.భారతి, రహెమాన్, సి.రాజేశ్వరీ, చైతన్య, బురానొద్దీన్, పహేదాపాషా, సాదిక్‌పాషా, సురేష్‌కుమార్, ఎల్.రాకేశ్, పి.రవిశంకర్, జి.అశోక్‌కుమార్, కలెక్టరేట్ సీనియర్, జూనియర్ సహాయకులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఎగువ నుంచి భారీగా నీటి విడుదల

- జూరాలకు 14,500 క్యూసెక్కులకు పెరిగిన వరద
- అన్ని ఎత్తిపోతల నుంచి మొదలైన నీటి తోడిపోత
- కాల్వలు, ఎత్తిపోతల ఆయకట్టు రైతుల్లో ఆనందం



ఆల్మట్టి జలాశయం నుంచి జల విద్యుదుత్పత్తి ద్వారా దిగువకు వస్తున్న వరద

న్యూస్‌టుడే, ధరూర్

కృష్ణా ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలతో జూరాల ఆయకట్టు రైతుల్లో సాగు నీటిపై ఆశలు చిగురిస్తున్నాయి. ఆలస్యంగానైనా కృష్ణమ్మ ఆశలను వమ్ము చేయకుండా వస్తుందన్న నమ్మకం నిజం కావటంతో ఆనందం వెల్లివిరుస్తోంది. మొన్నటి వరకు రెండు వేల క్యూసెక్కుల వరకే ఉన్న వరద రాక బుధవారం ఉదయం నుంచి భారీగా పెరిగింది. ఉదయం 9,770 క్యూసెక్కుల వరకు వరద వచ్చి చేరుతుండగా ఉజని నది(భీమానది) గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ఈ నీరు గురువారం జూరాలకు చేరనుంది. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జూరాల నుంచి కోయిల్‌సాగర్, భీమా-1 భీమా-2 పథకాలకు, అలాగే నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం నుంచి నీటి తోడిపోతకు అనుమతి ఇచ్చినట్లు ప్రాజెక్టుల సీఈ ఖగేందర్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. అధికారుల సమాచారం మేరకు సాయంత్రం 6 గంటలకు జలాశయంలోకి 14,500 క్యూసెక్కుల వరకు వరద వచ్చి చేరుతోంది. జలాశయం నుంచి ఎత్తిపోతల పథకాలు, పంట కాల్వలకు కలిపి 4,750 క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయంలో నీటినిల్వ 7 టీఎంసీలకు చేరువైనట్లు అధికారులు తెలిపారు.

ఆల్మట్టి నుంచి పెరుగుతున్న వరద : మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలతో అక్కడి ప్రాజెక్టుల నుంచి దిగువకు నీటి విడుదల పెరిగింది. ఈ క్రమంలో పైనుంచి రానున్న వరదను దృష్టిలో ఉంచుకొని ఆల్మట్టి జలాశయం నుంచి నీటి విడుదలను బుధవారం ఉదయం నుంచి పెంచినట్లు తెలిసింది. ఆల్మట్టికి దాదాపు 35వేలకు పైగా క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండగా జల విద్యుదుత్పత్తి ద్వారా 30వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. నారాయణ్‌పూర్ జలాశయంలోకి బుధవారం సాయంత్రానికి వరద 20వేల క్యూసెక్కుల వరకు ఉంది. జలాశయంలో నీటినిల్వ 35 టీఎంసీల గరిష్ఠ స్థాయికి చేరుతుండటంతో ఏ క్షణంలోనైనా జల విద్యుదుత్పత్తి లేదా క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేసే అవకాశముంది. కర్ణాటక ప్రాజెక్టుల నుంచి, ఉజని నది నుంచి విడదలవుతున్న వరద కలిస్తే జూరాలకు నీటి రాక రెండు మూడు రోజుల్లో మరింత పెరగనుంది.

పంటల సాగుకు ఊరట : జూరాల జలాశయం కింద దాదాపు 1.4 లక్షల ఎకరాలు, పరివాహక ప్రాంతంలో మరో 20వేల ఎకరాలు మోటార్ల ద్వారా పంటలు సాగుచేశారు. ఇన్నాళ్లూ వరద లేక చివరిదాకా సాగునీరు అందుతుందో లేదో.. జలాశయంలో నీరంతా ఖాళీ అయితే పంటలు మధ్యలోనే ఎండుతాయో అన్న ఆందోళనలో ఉన్న రైతాంగానికి ఊరట లభించింది. జలాశయంలో మరో 3.50 టీఎంసీల నీరు వచ్చి చేరితే గరిష్ఠ స్థాయికి నీటినిల్వ చేరుతుంది. అదే జరిగితే ఖరీఫ్ పంటకు పూర్తిస్థాయిలో ఢోకా ఉండదని జూరాల అధికారులు చెబుతున్నారు. మొన్నటి వరకు ముందే నీటిని విడుదల చేసి, ప్రాజెక్టుకు వరద రాక రైతులు, ప్రతిపక్షాల నుంచి విమర్శలు ఎదుర్కొన్న ప్రభుత్వం, అధికారులు కూడా తాజా పరిస్థితితో ఊరట చెందారు.



జూరాల జలాశయంలో నీటి నిల్వ ఇలా..

విద్యార్థుల ఆత్మహత్యలు పట్టని ప్రభుత్వం : ఏబీవీపీ

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలు ప్రభుత్వానికి పట్టడంలేదని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శ్రీధర్ విమర్శించారు. విద్యార్థి ఆత్మహత్యల పట్ల నిరసన వ్యక్తంచేస్తూ మహబూబ్‌నగర్‌లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి దిష్టిబొమ్మతో బుధవారం ఆందోళన చేశారు. తెలంగాణ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీధర్‌తోపాటు రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు రాము మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్ కళాశాలలు విద్యార్థుల ఆత్మహత్యలకు అడ్డాలుగా మారాయని వాపోయారు. వారంలో నలుగురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం కారణాలు తెలుసుకోవడంగానీ, కళాశాలలపై చర్యలుగాని తీసుకోలేదని అన్నారు. తెరాస అధికారంలోకి వస్తే కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకుంటామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. బంగారు తెలంగాణకు బాటలు వేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం భావిభారతానికి బాటలు వేసే విద్యార్థుల ఆత్మహత్యలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నాయకులు శివ, లోకేశ్, నరేశ్, నవీన్, కాశీం, సుదర్శన్, బాలు, మహేశ్, గుణదీప్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి శ్రీహరి దిష్టిబొమ్మతో నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులు

మహబూబ్‌నగర్‌లో సెప్టెంబర్ 10న వాల్మీకి (బోయ) వధూవరుల వివాహ పరిచయ వేదిక



వాల్మీకి (బోయ) కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ మహబూబ్‌నగరలో సెప్టెంబర్ 10న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : వి.వి.కన్వెన్షన్ హాల్, సుభాష్‌నగర్, తెలంగాణ చౌరస్తా, బోయనపల్లి గేట్ రోడ్, మహబూబ్‌నగర్.

ప్రత్యేకతలివీ...: వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.

పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 1900/–.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి.ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, ఇంటి నెం. 1-6-72/6, రైల్వేస్టేషన్ రోడ్, తెలంగాణ నాన్ గెజిటడ్ భవన్ ఎదురుగా, తెలంగాణ చౌరస్తా, మహబూబ్‌నగర్. ఫోన్స్ : 8008551130, వరంగల్ : 8008550132, కరీంనగర్ : 8008551132, కర్నూలు : 8008551140, నిజామాబాద్ : 8008551131, ఖమ్మం : 8008550131, సూర్యాపేట్ : 9177147543, హైదరాబాద్ : 8008529393.

వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్‌ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజిలు కూడా లభ్యమవుతాయి.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

ఈ–కార్యాలయంపై శిక్షణ

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : కాగిత రహిత పాలనకు ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖలో త్వరలో శ్రీకారం చుట్టనున్నారు. ఈ-కార్యాలయం అమలు ప్రక్రియను వేగవంతంగా అన్ని శాఖల్లో ప్రారంభించేందుకు జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ చర్యలు చేపట్టారు. జిల్లాలోని ప్రభుత్వ అధికారులందరికీ ఈ-కార్యాలయంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించడంతో వివిధ శాఖల అధికారులు కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ బాట పట్టారు. బుధవారం ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారులకు విడతల వారీగా ఈఎండీ వాసుదేవరావు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ విధానం వల్ల కలిగే ఉపయోగాలు, దస్త్రాల భద్రత తదితర అంశాలపై అధికారులకు వివరించారు. కార్యక్రమంలో ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ పర్యవేక్షకుడు మధుసూదన్‌రాజు, మహ్మద్ అర్షద్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్ సమీపంలో అటవీశాఖ భూమిలో కొనసాగుతున్న పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు

- 575.25 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయింపు
- త్వరలోనే పరిహారమూ చెల్లించనున్న ప్రభుత్వం

పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణానికి ప్రధాన అడ్డంకిగా మారిన అటవీశాఖ అనుమతి దాదాపుగా లభించినట్టే. పరిహారం చెల్లింపు మినహాయించి, భూ కేటాయింపు పూర్తయింది. త్వరలోనే దాదాపు రూ.9 కోట్ల వరకు పరిహారం అందనున్నట్లు అటవీశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తానికి అటవీశాఖ అనుమతులతో ప్రాజెక్టు నిర్మాణ పనులు ఇకపై సాఫీగా సాగనున్నాయి.



అచ్చంపేట సమీపంలో అటవీశాఖకు ప్రత్యామ్నాయంగా కేటాయించిన ప్రభుత్వ భూమి

పాలమూరు - రంగారెడ్డికి అటవీశాఖ ఆమోదం

నాగర్‌కర్నూల్ : తాగు, సాగునీటి అవసరాల కోసం నిర్మిస్తున్న పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల భారీ ప్రాజెక్టుకు అవసరమయ్యే భూసేకరణ వ్యవహారం దాదాపుగా చివరిదశకు చేరింది. ప్రాజెక్టు నిర్మాణంలో పట్టా, అసైన్డు, ప్రభుత్వ భూములతోపాటు అటవీశాఖకు సంబంధించిన భూములు కూడా ముంపునకు గురవుతున్నాయి. ఇందులో పట్టా, అసైన్డు భూములకు అధికారులు పరిహారం అందజేస్తూ భూసేకరణ చేపడుతుండగా.. అటవీశాఖకు సంబంధించిన భూమికి పరిహారం, సేకరించిన భూమికి బదులుగా మరోచోట భూమిని కేటాయిస్తూ భూసేకరణ చేస్తున్నారు. భూ కేటాయింపు ప్రక్రియ ఇటీవలే పూర్తికాగా, పరిహారం చెల్లించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో ముంపునకు గురవుతున్న 513.5 ఎకరాల అటవీప్రాంత భూమికి బదులుగా జిల్లా కలెక్టరు శ్రీధర్ రెవెన్యూ శాఖ పరిధిలోని 575.25 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

27,986 ఎకరాల భూసేకరణ అవసరం

ప్రభుత్వం పాలమూరు జిల్లాల్లో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్రాజెక్టుల్లో పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఒకటి. ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులకు 27,986 ఎకరాల భూమి అవసరమని అధికారులు గుర్తించారు. ఇందులో 14,450 ఎకరాల భూసేకరణ పూర్తయింది. మిగిలిన దాదాపు 13 వేలకుపైగా ఎకరాల భూసేకరణ కోసం చేపట్టిన సర్వేలో 11,704 ఎకరాల పట్టా భూమి, 1,177 ఎకరాల ప్రభుత్వ భూమి, 513.5 ఎకరాల అటవీశాఖకు సంబంధించిన భూమి ముంపుకు గురికానున్నట్లు సర్వే అధికారులు తేల్చారు. పట్టా, ప్రభుత్వ (అసైన్డు) భూమికి పరిహారం ఇస్తే సరిపోతుంది. అటవీ చట్టం ప్రకారం దేశ రక్షణ, ప్రజా ప్రయోజనాల కోసం మాత్రమే అటవీశాఖకు సంబంధించిన భూమిని తీసుకోవాలి. తీసుకున్న భూమికి బదులుగా మరోచోట భూమిని కేటాయించాలి. నిర్దేశిత మార్కెటు విలువ ప్రకారం పరిహారం అందజేయాలన్న నిబంధన చట్టంలో ఉంది. కొల్లాపూర్ పరిసర ప్రాంతాల్లోని 513.5 ఎకరాల అటవీశాఖ భూమి పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు కింద ముంపుకు గురవుతోంది. ఈ భూమికి బదులుగా అచ్చంపేట మండలంలోని గట్టుతుమ్మెన, ఐనోలు గ్రామాల పరిధిలో 575.25 ఎకరాల ప్రభుత్వ భూమిని అటవీశాఖకు కేటాయిస్తూ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరు శ్రీధర్ ఇటీవలే ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి మిగిలిపోయిన భూసేకరణ కోసం అధికారులు చర్యలు తీసుకొంటున్నారు.

రెవెన్యూ భూమిని కేటాయించారు..

ప్రభుత్వం ఇటీవలే రెవెన్యూశాఖకు సంబంధించిన భూమిని కేటాయించింది. 513.5 ఎకరాల అటవీశాఖ భూమి పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణపనుల కింద ముంపునకు గురవుతోంది. ఈ భూమికి బదులుగా అచ్చంపేట మండల పరిధిలోకి వచ్చే గట్టుతుమ్మెన, ఐనోలు గ్రామాల పరిధిలో 575.25 ఎకరాల భూమిని కేటాయించారు. పరిహారం తాలూకు డబ్బు రావాల్సి ఉంది.

- జోజి, నాగర్‌కర్నూల్ జిల్లా అటవీశాఖ అధికారి

సంకల్పంతోనే ఆధునిక సేద్యం

కల సాకారం : జూపల్లి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ జితేందర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే ఆల, మంత్రి జూపల్లి, నిరంజన్‌రెడ్డి

కొత్తకోట, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగ అభివృద్ధికి అనేక పథకాలు చేపట్టాయని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం సంకల్పించిన నవభారత సంకల్పంపై అవగాహనా కార్యక్రమాన్ని వనపర్తి జిల్లా మదనాపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు నిరంజన్‌రెడ్డి, ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ముఖ్యశాస్త్రవేత్త జేవీ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ రైతులు శాస్త్రీయ దృష్టితో ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సాగులో పెట్టుబడిని తగ్గించే మార్గాలను అవలంబించాలని, సేంద్రియ వ్యవసాయ విధానానికి అలవాటు పడాలన్నారు. అందరూ ఒకే పంటను సాగు చేస్తే డిమాండ్ తగ్గి ధరలు పడిపోతాయని దీనిని రైతులు దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

- ఎంపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ దేశమైన భారత్‌లో రైతులు బాగుంటేనే దేశం అభివృద్ధి సాధిస్తుందన్న ఉద్దేశంతో కేంద్రం 2022 నాటికి వ్యవసాయంలో రెండింతల వృద్ధి, ఆదాయం సాధించాలని సంకల్పించింది. అందుకు అనుగుణంగా రైతులు సంకల్పం తీసుకోవాలని అప్పుడే నవభావత నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎంపీపీ మౌనిక, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ రాజేశ్వరమ్మ, గౌని బుచ్చారెడ్డి, విండో అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచి భాగ్యమ్మ, టీసీ సభ్యులు వెంకట్‌నారాయణ, శాస్త్రవేత్తలు బీకేసింగ్, రాజేంద్రకుమార్, సురేష్‌కుమార్ మస్తానయ్య, సదానంద, పూజాచౌదరి, అనిత తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేసేంతవరకు పోరాటాలు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : కాంట్రిబ్యూటరీ పింఛన్ పథకం రద్దు చేసేంత వరకు పోరాటాలు కొనసాగించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. బుధవారం టీఎన్జీవో భవనంలో నిర్వహించిన సమావేశంలో, కలెక్టరేట్‌లో నిర్వహించిన ఆందోళనలో నాయకులు మాట్లాడారు. సీపీఎస్ రద్దు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా ఆందోళనలు నిర్వహిస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసలు పట్టించుకోవడం లేదని అన్నారు. ఎక్కువ సమయంలో ప్రభుత్వ ఉద్యోగిగా పని చేసి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తే ఉద్యోగ విరమణ తరవాత పింఛన్ ఇవ్వకపోవడం సరికాదని చెప్పారు. గురువారం ఉద్యోగులందరు కలిసి నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో నిరసనలు తెలపాలని కోరారు. ప్రభుత్వ సేవకు జీవితాన్నే ధారపోస్తుంటే ఉద్యోగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ప్రతిఫలం ఇదేనా? అని ప్రశ్నించారు. ఉద్యోగుల జీవితాలకు ఆశనిపాతంలా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్)ను పునరుద్ధరించాలన్నారు.



నిరసన ర్యాలీలో ప్లకార్డులతో ఉద్యోగులు

అమరవీరుల స్థూపం వద్ద నివాళి : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ఐకాస ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ కూడలిలో మానవహారం నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళి అర్పించారు.



కలెక్టర్‌కు ర్యాలీగా వస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ఐకాస నాయకులు

- టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణారావు, శంకర్, ఉపాధ్యక్షులు చంద్రానాయక్, కోశాధికారి శ్రీధర్ గౌడ్, టీజీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, బక్క శ్రీనివాస్, బాలరాజు, రెవెన్యూ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చెన్నకిష్టయ్య, రాజ్‌గోపాల్, గౌరవ అధ్యక్షుడు రాజేశ్, ఏఈఈల సంఘం నాయకులు విజయ్‌కుమార్, సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలస్వామి, రాజశేఖర్, తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జ్ఞానేశ్వర్‌రెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు హీరాం, ఆర్అండ్‌బీ నాయకులు శంకర్, సత్యనారాయణ, వైద్యారోగ్యశాఖ మినిస్టీరియల్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.గిరిమోహన్‌రెడ్డి, టీటీయూ జిల్లా అధ్యక్షుడు, నారాయణ, ఎస్అండ్‌ఎల్ఆర్ కార్యదర్శి వి.రంగయ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం కిషన్, శంకర్ పాల్గొన్నారు.

1న డీఆర్‌డీఏ ఉద్యోగ మేళా

పాలమూరు, న్యూస్‌టుడే : జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వచ్చే నెల 1న ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్లు డీఆర్‌డీవో జగదీశ్వర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓ ప్రైవేటు కంపెనీలో సేల్స్ ట్రైనీ ఉద్యోగాలు 25 ఖాళీగా ఉన్నాయని, అందులో 19-35 ఏళ్ల వయస్సున్న పురుష అభ్యర్థులకు మాత్రమే అవకాశం ఉందన్నారు. ఎంపికైన అభ్యర్థులు మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, వికారాబాద్ జిల్లాల్లో పని చేయాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.7 వేల వేతనంతోపాటు ఇతర భత్యాలు ఇస్తామని తెలిపారు. వివరాలకు 96187 66866 నంబరుకు ఫోన్ చేయాలన్నారు.



పాపికొండల్లో రమేశ్ తీసిన చిత్రరాజం

ఛాయాచిత్రం..

భావం అనంతం

ప్రకృతి చిత్రాలు తీస్తున్న రమేశ్

అవార్డులు అందుకొంటున్న వైనం

కుక్కపిల్ల.. సబ్బుబిళ్ల కాదేదీ కవితకనర్హం అన్నాడో కవి. అందమైన గిరిజన అమ్మాయి, బొమ్మ, పల్లె పిల్లలు, ప్రకృతి, జంతువులు, నిర్మాణాలు, కట్టడాలు, కొండలు, కోనలు ఇలా అన్నీ ఛాయాచిత్రానికి అర్హమైనవే. వెయ్యి పదాల్లో చెప్పలేని భావాలను ఒక్క బొమ్మతో పలికించవచ్చు. అంతటి ప్రాధాన్యం ఉంది దానికి. అలాంటి ఛాయాచిత్ర రంగంలో రాణిస్తున్నారు వనపర్తికి చెందిన ఎస్వీ రమేశ్. జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో ఆయన తీసిన వాటిని పంపి అవార్డులూ అందుకున్నారు. తాజాగా సహ భారత ఛాయాచిత్ర సమాఖ్య గౌరవాన్నీ పొందారు. ఛాయాచిత్ర కళను వ్యాపారాత్మకంగా కాకుండా కళాత్మకంగా చూస్తున్నందునే అవార్డులు వస్తున్నాయని రమేశ్ చెబుతున్నారు.

- న్యూస్‌టుడే, వనపర్తి

అందాల కోసం అరకు..

ఛాయాచిత్ర మెళకువలు నేర్పిన గురువులను సంప్రదించారు. ఎన్ని దృశ్యాలు తీసినా తృప్తి కలగడం లేదని, స్థానికంగా ఉంటే అనుకున్నవి తీయలేవని, అందమైన దృశ్యాల కోసం అరకు, పాపికొండలు తదితర ప్రదేశాలకు వెళ్లాల్సిందిగా వారు సూచించారు. అలా అందమైన ఫొటోల కోసం అరకుకు పయనమయ్యారు. ఎప్పుడు పోటీలు జరిగినా.. దరఖాస్తు పంపాలనుకుంటే అరకు, పాపికొండలకు వెళ్లిపోయేవారు. అలా అక్కడ కెమెరాలో బంధించిన దృశ్యాలను పోటీలకు పంపేవారు. ఛాయాచిత్రాలు తీయడానికి అరకు, పాపికొండలు అనుకూలమైన ప్రాంతాలని రమేశ్ చెబుతుంటారు. ఏటా సెప్టెంబరు నుంచి డిసెంబరు మధ్యలో అక్కడికి వెళ్లి తీస్తానంటారు. అక్కడి వాతావరణం, కెమెరాకు అనుకూలమైన కాంతి, కావాల్సిన అంశాలు, ముఖ్యంగా దట్టంగా కమ్ముకునే పొగమంచు లాంటివి ఎంతో అనుకూలమంటారు. అక్కడి సెలయేరులు, ఒడిశా-విశాఖపట్టణం మధ్యగల ఒనకడిల్లీ ప్రాంతంలోని బోండాస్‌తెగ గిరిజనుల అహర్యం, అలవాట్లు ఎంతో అనుకూలమంటారు. అలా అక్కడ తీసిన ఛాయాచిత్రాలనే జాతీయ, అంతర్జాతీయ పోటీలక పంపుతానంటారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొల్లాపూరు వద్దగల త్రివేణిసంగమమూ పాపికొండల మాదిరిగా అభివృద్ధి చెందితే మేలైన ఛాయాచిత్రాలకు అరకు వెళ్లాల్సిన అవసరమే లేదంటారు.



బోండాస్ గిరిజన తెగ మహిళలు

సాధించిన అవార్డులు..

- మొట్టమొదటిసారిగా 2017 జనవరిలో అరకులో అరకు ఫ్రెండ్లీ టూర్ ఫొటో ఎగ్జిబిషన్‌లో పాల్గొని అవార్డు సాధించారు.
- 2017లోనే ఫిబ్రవరిలో ఇండియన్ ఫొటో సెలూన్‌లోనూ మెరిట్ అవార్డు పొందారు.
- ఏప్రిల్‌లో లైసెన్సియేటివ్ సెలూన్ ఆఫ్ ఆర్ట్స్, అండ్ ఫొటోగ్రఫీ అకాడమీ నిర్వహించిన పోటీలోనూ మెరిట్ అవార్డు సాధించారు.
- ఆగస్టులో భారత సహా ఛాయాచిత్ర సమాఖ్య నిర్వహించిన అంతర్జాతీయ ఛాయాచిత్ర పోటీలోనూ అవార్డు అందుకున్నారు.

ఆర్ట్ ఫొటో ప్రదర్శనతో కెరీర్ మలుపు..

2012లో హైదరాబాద్‌లో ఎంసీ శేఖర్ ఆర్ట్ ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. అక్కడికి వెళ్లిన రమేశ్ ఛాయాచిత్ర కళాఖండాలను చూసి ప్రభావితుడయ్యారు. అక్కడే ఉన్న హుసేన్‌ఖాన్, కుమారస్వామి అనే ఛాయాచిత్రకారులతో పరిచయం ఏర్పడింది. తనకూ అలాంటివి తీయాలని ఉందని వారితో తెలిపారు. వారు మెళకువలను నేర్పించారు. అలాగే పోటీలకు ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలిపారు. అలా వారి మార్గదర్శకత్వంలో కళాత్మక ఛాయాచిత్రాలు తీస్తూ వస్తున్నారు. అయినా ఆయనలో కళాతృష్ణ తీరలేదు. ఏదో సాధించాలన్న తపన అలాగే మిగిలిపోయింది. అలుపెరగకుండా కనిపించిన దృశ్యాన్నల్లా కెమెరాలో బంధించేవారు.



పొగమంచులో గిరిజనుల నాట్య విన్యాసం

అన్నకు సహాయకారిగా ఉంటూ...

వనపర్తిలో 1998లో రమేష్ అన్న రాజు ఫొటోస్టూడియో నడిపేవారు. అన్న శుభకార్యాలయాలకు వెళితే స్టూడియో చూసుకునేందుకు ఒకరు అవసరమని తమ్ముడు రమేశ్‌ను పిలిపించుకున్నారు. వనపర్తిలో స్టూడియోలో ఉంటూ ఫొటోలు దించుతూ ఉండేవారు. ఫొటోగ్రఫీ అంటే ఇంతేకదా అనుకున్నారు. ఛాయాచిత్ర రంగంలో కొంత ప్రత్యేకత కనబరిస్తే అన్న మెచ్చుకోవడమే కాకుండా మంచి పేరూ వస్తుందని తలపోసేవారు.



సాయం సంధ్యలో పిల్లల బండిచక్రాల ఆట

లండన్ అవార్డు అందుకోవాలన్నది లక్ష్యం

జాతీయ, అంతర్జాతీయ ఛాయాచిత్ర పోటీల్లో పాల్గొని అవార్డులు సాధించాను. లండన్ రాయల్ ఫొటో సొసైటీ అవార్డు అందుకోవాలన్నది చిరాకల కోరిక. అందులో అవార్డు సాధిస్తే చాలనిపిస్తోంది.

- ఎస్వీ రమేశ్, ఛాయాచిత్రకారుడు



కృషికి ఫలితం..

అవార్డు సొంతం

వనపర్తి ఆర్టీసీలో సంస్థాపరంగా నిర్దేశించుకున్న ప్రణాళికను నిర్వాహకులు, సాంకేతిక నిపుణులు, కార్మికులు పక్కాగా అమలు చేయడంతో రాష్ట్రస్థాయి హైమైలేజ్ వాహనాల అవార్డును సాధించారు. డిపోనకు చెందిన సాంకేతిక నిపుణలు చేసిన కృషి ఫలితంగా 8 బస్సులు లక్ష్యాన్ని అధిగమించి అశోకా లేలాండ్ కంపెనీ ప్రకటించే అవార్డును కైవసం చేసుకున్నారు. ఉమ్మడి జిల్లాలోని మహబూబ్‌నగర్, షాద్‌నగర్ తోపాటు వనపర్తి ఆర్టీసీ డిపో బస్సులు ఈ అవార్డును సాధించాయి.

- న్యూస్‌టుడే, వనపర్తి పట్టణం



వనపర్తి ఆర్టీసీ డిపో బస్సు

పక్కా ప్రణాళికతో ముందుకు | **లక్ష్యాన్ని అధిగమించిన 8 ఆర్టీసీ బస్సులు** | **16 మంది సాంకేతిక సిబ్బందికి ప్రశంసాపత్రాలు**

లక్ష్య సాధన ఇలా..

ఆర్టీసీలో హైమైలేజ్ వాహనాల అవార్డులు రావడం సామాన్యమైన అంశం కాదు. సంస్థలోకి కొత్తగా వచ్చే బస్సులు, ఇతర అన్ని కండీషన్లతో ఉన్న బస్సులు నిర్దేశించిన సమయం నుంచి చిన్న మరమ్మతులు, ఆయిల్ మార్పిడి, ఊడ్చడం, తూడ్చడం, కడగడం మినహాయించి ఎలాంటి పెద్ద మరమ్మతులు లేకుండా డిపోనకు చెందిన ఆత్మకూరు, ఖిల్లాగణపురం, కొల్లాపూర్ వెళ్లే 8 వాహనాలు నిర్దేశిత 10 లక్షల కి.మీ.కు ఎలాంటి పెద్ద మరమ్మతులు లేకుండా 14 లక్షల కి.మీ. హైమైలేజ్ అవార్డును సాధించాయి. దీనికి రాష్ట్రస్థాయిలో 2015-16కుగాను అశోక్ లేలాండ్ కంపెనీ ప్రకటించే హైమైలేజ్ వాహనాల అవార్డుకు వనపర్తి డిపోను ఎంపిక చేశారు. ఇందుకోసం ఆర్టీసీలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించడానికి పక్కా ప్రణాళికను రూపొందించుకొని అమలు చేశారు. నిర్వాహకుల నిరంతర పర్యవేక్షణ, సాంకేతిక వర్గం శ్రమ, కృషి ఎంతో ఇమిడి ఉన్నాయి. డిపోనకు ఈ అవార్డుతో పాటు ఏఈఎం ఎ.యాదయ్య, సాంకేతికవర్గం బి.రాంబాబు, వి.శ్రీనివాసులు ఎ.వెంకటేష్, పీవీఎస్‌గౌడు, ఈపీ రెడ్డి, ఎం.తిరుపతయ్య, ఏబీ మహమూద్, జి.ఎస్‌గౌడు, సి.రమేష్, ఎంఏ రహీం, జీబీ స్వామి, కె.చిట్టిబాబు, ఆర్‌సీ శేఖర్, జేజీ నర్సింహ, ఎం.నారాయణకు ప్రశంసాపత్రాలు లభించాయి. ఈనెల 23న రాష్ట్ర రాజధానిలోని బస్‌భవన్‌లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఎండీ రమణారావు, అశోక్ లేలాండ్ కంపెనీ ప్రతినిధులు తదితరుల చేతులమీదుగా అవార్డును, ప్రశంసాపత్రాలను ఈ డిపో సాంకేతిక వర్గం అందుకుంది.



ఆర్టీసీ బస్సు వద్ద మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ప్రణాళిక అమలు ఇలా..

ఆర్టీసీ బస్సులు రోజువారీగా కండీషన్‌లో ఉండడంతోపాటు సంస్థపరంగా నిర్దేశించుకున్న ప్రణాళికను పక్కాగా అమలు చేస్తారు. రోజు, వారం, పక్షం, నెలవారీగా ఉన్న ప్రణాళిక అమలు చేపట్టాల్సి ఉంటుంది. రోజువారీగా రేడియేషన్, ఇంజన్ ఆయిల్, వివిధ భాగాల పైపులు పరిశీలించడం, వారినికోసారి ఆయిల్ మార్పిడి, నెలకోసాకి వాహనాల చక్రాల సర్వీసింగ్, కమాన్ పట్టీలు, ఇంజన్ శబ్దం తదితరాలు పరిశీలించాల్సి ఉంటుంది. మూణ్నెల్లకోసారి క్లచ్, గేర్‌బాక్స్ డిఫరెన్షియల్ రేర్ యాక్సిల్, హబ్ సర్వీసింగ్ వంటివి అమలు చేయాల్సి ఉంది. ఏడాదికోసారి నిర్దేశించిన వాటన్నింటినీ చేయాల్సి ఉండడంతోపాటు పెయింటింగ్, ఫిట్‌నెస్ చేపడతారు. రోజూ డీఎం గ్యారేజీకి వెళ్లి వాటన్నింటినీ పరిశీలిస్తారు. 15 రోజులకోసారి రాత్రిపూట తనిఖీలను నిర్వహిస్తారు. వారానికి రెండుసార్లు ప్రత్యేక పరిశీలన చేస్తారు. రోజూ డీజిల్, వాషింగ్, స్వీపింగ్, కడగడం అయ్యాక బస్సులు ఫిట్‌నెస్ విభాగానికి వెళతాయి. అక్కడ పరిశీలించాకే బయటకు వదలుతారు. ఇవన్నీ పకడ్బందీగా అమలు చేయడంతో ఇక్కడి ఆర్టీసీ అవార్డుకు ఎంపికైంది.



రాష్ట్రస్థాయి అవార్డును అందుకుంటున్న వనపర్తి ఆర్టీసీ సాంకేతిక సిబ్బంది

మెకానిక్‌ల చేయూత ఎంతో ఉంది..



డిపోనకు హైమైలేజ్ అవార్డు రావడానికి మెకానిక్‌ల చేయూత ఎంతో ఉంది. పని విధానంలో ఎప్పటికప్పుడు అప్రమత్తతతో వ్యవహరిస్తున్నాం. పక్కా ప్రణాళికను అమలు పర్చడంతోనే బస్సులు లక్ష్యాన్ని అధిగమించాయి.

- యాదయ్య, ఏఈఎం

సమష్టి కృషితోనే...



సమష్టి కృషితోనే డిపోనకు హైమైలేజ్ అవార్డు లభించింది. ఇందుకు సాంకేతిక వర్గం శ్రమ కృషి ఎంతో ఉంది. వీరు చేసిన కృషి అభినందనీయం. మెరుగైన సేవల కోసం ఆర్టీసీని మరింత బలోపేతం చేస్తాం. ప్రజలు సేవలను పెందే అన్ని కర్యాక్రమాలను చేపడతాం.

- రామయ్య, డీఎం

గర్వంగా ఉంది..



వనపర్తి ఆర్టీసీకి హైమైలేజ్ అవార్డు రావడం ఎంతో గర్వంగా ఉంది. సాంకేతిక విభాగంలో కార్మికులంతా మెరుగైన ఫలితాలనే ఆశిస్తారు. ఇక్కడ అందరూ కలిసికట్టుగా పని చేయడం మూలంగా అవార్డు వచ్చింది. భవిష్యత్తులో మరిన్ని సాధించాలని ఉంది.

- ఏబీ మహమూద్, మెకానిక్

మంచి ప్రోత్సాహంతోనే..



డిపోలో మంచి ప్రోత్సాహం ఉంది. సంస్థ పురోభివృద్ధికి కార్మికులు కంకణబద్ధులై పనిచేస్తున్నారు. సమయపాలన, లక్ష్య సాధన వంటివి పాటిస్తుండడంతో మంచి ఫలితాలు వస్తున్నాయి. అవార్డు రావడం వనపర్తి ప్రాంతానికే మంచి పేరు తెచ్చినట్లయింది.

- సి.రమేష్, మెకానిక్



దొడగుంటపల్లిలో రైతు రాములు ఏర్పాటు చేసుకొన్న నీటి నిల్వగుంత

చుక్క నీరు.. చక్కని సాగు

న్యూస్‌టుడే, పెద్దమందడి

వర్షాభావంతో సాగుచేసిన పంటలు ఎండుతున్నా మొక్కవోని ధైర్యంతో ఉన్న నీటిని ఒడిసిపట్టి చుక్కచుక్కతో చక్కటి వ్యవసాయం చేస్తున్నారు పెద్దమందడిలోని పలువురు రైతులు. వారు ఏర్పాటు చేసుకొన్న ఫాంపాండ్లే ప్రాణాధారంగా మారాయి. ప్రస్తుతం కరవు రైతును ఎగతాళి చేస్తున్నా. ఆత్మస్థైర్యంతో ముందుకెళుతూ దాన్ని జయిస్తున్నారు.

కరవును జయించిన అన్నదాతలు

సహజ ఫాంపాండ్లతో ఉపయోగాలు

ఇలా ముందుకు..

పంటల కోసం వేసిన బోరుబావులు ఇంకిపోయి అతి తక్కువ నీరు అందిస్తున్నా దాన్ని వృథా కానివ్వకుండా ఒక గుంతలో నిల్వచేసి వాటి ద్వారా వరి, వేరుసెనగ పంటలతోపాటు కూరగాయలు, పాడిపశువులకు గడ్డిని పెంచుకొంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రస్తుతం కరవు కొనసాగుతున్నా రైతులు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా వ్యవసాయం చేసుకొంటున్నారు. కరవు వచ్చినప్పుడు బోరుబావి నుంచి నేరుగా పంటలకు నీరు అందించడం సాధ్యం కాదు. పొలంలో ఒక దగ్గర నిల్వ గుంతను ఏర్పాటు చేసుకొని అందులో నీటిని నిల్వచేసి ఏకకాలంలో నీరందించేందుకు వీలుగా ఉంటుంది. చుక్కనీరు వృథా కానీయకుండా నిల్వగుంతలో భద్రపరిచి వాడుకోవచ్చు. దీంతో రైతులు ఎలాంటి ఇబ్బంది లేకుండా వ్యవసాయం చేసుకోవచ్చని నిరూపిస్తున్నారు.



దొడగుంటపల్లి రైతు సాగుచేసిన కూరగాయలు



నిల్వనీటి ఆధారంగా సాగుచేసిన వరిపంట

కరవులో ఆదరువు..



కరవులో నీటి నిల్వగుంతలే రైతులకు లాభదాయకంగా మారాయి. బోరుబావిలో ఎన్ని నీళ్లున్నా నీటి నిల్వగుంతకు సాటిరావు. నిల్వ గుంతలోని నీటిని వాడుకోవటంతో పంటకు సమృద్ధిగా నీరు అందించవచ్చు. వేసవిలో బోరుబావి నుంచి పంటకు అందించే నీరు అంతంతమాత్రంగా అందుతోంది. అదే నిల్వగుంత ద్వారా నీరందిస్తే పంటకు సరిపడా నీరందుతోంది. నేను మొదట్నుంచీ నిల్వగుంతతోనే వ్యవసాయం చేస్తున్నా. వేరుసెనగ పంటకు తుంపర సేద్యం ద్వారా నీరందిస్తున్నా. నిల్వగుంత ఉండడంతో ఆరెకరాల్లో సాగుచేసే పంటకు అందిచే తడి మూడు రోజుల్లో పూర్తి చేయవచ్చు.

- శ్రీశైలం, రైతు

నిల్వ గుంతనే ఆధారమైంది..



ఉన్న బోరుబావులు ఎండిపోయాయి. దీంతో కరవులో వ్యవసాయం భారంగా మారింది. ఏటా పంట ఎండిపోయి నష్టపోయాను. నాలుగేళ్లుగా బోరుబావుల నుంచి వచ్చే తక్కువ నీటిని ఒడసిపట్టి నిల్వ గుంతలో భద్రపరుస్తున్నా. ఆ నీటితో పశుగ్రాసం పెంచుతున్నా. దాంతో పాటు ఆరెకరాల్లో కూరగాయలు పండిస్తున్నా. కరవులో నిల్వగుంతలు రైతు నేస్తాలుగా ఉపయోగపడుతున్నాయి.

- దాసు దొడగుంటపల్లి

15 ఏళ్లుగా నిల్వ నీటితోనే వ్యవసాయం..



15 ఏళ్లుగా నేను నీటిని నిల్వచేసి పంటలకు పారిస్తున్నా. తవ్విన బోరుబావులు ఆరేళ్లు ఇంకిపోయి త్కువ నీరు పోస్తున్నాయి. అయినా నేను ఎక్కడా నిరాశ చెందలేదు నాకున్న ఆరెకరాల్లో వరి, వేరుసెనగ, కురగాయలు, మామిడి తోటలను సాగు చేస్తున్నా. నిల్వగుంత ఉండటంతో రైతుకు ధీమా ఉంటుంది. రెండ్రోజులు నిల్వ చేసుకొంటే మూడో రోజు పంటకు సమృద్ధిగా నీరందించవచ్చు. ఇప్పటికే నాలుగు బోర్లు వేశాను. నీరు రాలేదు. ఇటీవలే 500 అడుగుల లోతుకు మరోటి వేశాను. అందులో రెండు అడుగుల నీరు వచ్చింది. ప్రస్తుతం తక్కువ నీటిని పోస్తున్నాయి. వాటితో వ్యవసాయం చేయడం సాధ్యం కాదు. నీటి నిల్వ గుంతతో పంటకు నీరందిస్తున్నా.

- కురమయ్య పెద్దమందడి

ఆదర్శ గురువు

- విభిన్న రంగాల్లో ప్రతిభ
- ఉత్తమ ఉపాధ్యాయుడిగా పలుమార్లు అవార్డులు

న్యూస్‌టుడే, వనపర్తి గ్రామీణం



మాయలఫకీరు వేషధారణలో రాజశేఖర్‌చారి

బోధనలోనే కాకుండా విభిన్న అంశాల్లో ప్రతిభ చూపుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు జిల్లాలోని వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు రాజశేఖర్‌చారి. చిత్రలేఖనం, సాహిత్యం, వ్యాఖ్యానంలో తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్నారు. అలంపూర్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నఆయన పలువురి నుంచి ప్రశంసలందుకున్నారు.

జానపదంలోనూ.. : వీపనగండ్లకు చెందిన రాజశేఖర్‌చారి సుద్ద ముక్కతో గొలుసుల రూపంలో మినార్, వీణ, వయొలిన్ ఆకారాల తయారు చేసి ఆకట్టుకున్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల పటాన్ని గీసి సీసాలో అమర్చారు. రేడియోలోనూ 1996 నుంచి పాడుతున్నారు. హైదరాబాద్, వరంగల్, కర్నూలు రేడియో కేంద్రాల్లో జానపద గేయాలను పాడారు. వివిధ అంశాలకు చెందిన 100 పాటలు రాశారు. 'చిరుజల్లు' బాలసాహిత్య పుస్తకాన్ని రాశారు. ఇటిక్యాల చరిత్ర, ఉన్నత పాఠశాలపై 'వసంతం', సారథి పుస్తకాలను రాశారు. 300కుపైగా చిత్రబంధరేఖా చిత్రాలు గీశారు. ఏకాపాత్రాభినయంతోపాటు సాంఘిక నాటకాల్లో నటించారు.

ప్రముఖుల నుంచి ప్రశంసలు..: రాజశేఖరాచారి పలువురి నుంచి ప్రశంసలందుకున్నారు. 1991లో అక్షరకిరణం కళాజాతలో పాల్గొని మెప్పుపొందారు. 2013లో గద్వాల డివిజన్, 2000లో మానవపాడు, 2008లో బునాదిపురంలో పనిచేసి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డులు అందుకున్నారు. 2005లో అప్పటి విద్యాశాఖమంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.



మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్ నుంచి జ్ఞాపికను అందుకుంటున్న దృశ్యం


విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే లక్ష్యం..

నేను నేర్చుకున్న అంశాలన్నింటినీ విద్యార్థుల్లోనూ అవగాహన కల్పించి భావిపౌరులుగా తీర్చిదిద్దుతా. పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా ఇతర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నా.


- రాజశేఖరాచారి, భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు

హాయ్! బుజ్జీ!!

జీవితం అంటేనే పోరాటం, అది ఎప్పుడూ ధర్మం వైపునే ఉండాలి
– గౌతమ బుద్ధుడు



వడ్రంగి పిట్ట దాని ముక్కుతో చాలా వేగంగా చెట్టుకు రంధ్రం చేసేయగలదు. ఒక్క సెకెనులో అది ఏకంగా 20 సార్లు చెట్టుని పొడిచేయగలదంటే నమ్మగలరా?



పదమూడేళ్ల పిల్లాడు... యోగా గురువయ్యాడు!

■ ఎవరీ పిల్లాడు? మన పేజీలోకి ఎందుకొచ్చాడు?

బోలెడు ఆసనాలు నేర్పించే యోగా గురువు. ఇంత వరకే అయితే చెప్పుక్కర్లేదు. మన దగ్గర చిన్నారులు యోగా నేర్చుకోవడం మామూలే కావచ్చు. కానీ ఈ అబ్బాయిది మనదేశమే కాదు. అందుకే మన పేజీలోకి వచ్చాడు మరి.

■ మరి పేరేంటీ? ఊరేంటీ?

ఈ అబ్బాయి పేరు అడమ్ అవిన్. వయసు పదమూడేళ్లు. ఉండేది అమెరికా ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడెర్‌డేల్.

■ అసలీ అబ్బాయి యోగా ఎక్కడ నేర్పిస్తాడు?

పొద్దున్నే టీవీలో యోగా నేర్పించడం చూసే ఉంటారుగా. అలా ఈ పిల్లాడు కూడా ఇక్కడి 'చిల్డ్రన్స్ టెలివిజన్ నెట్‌వర్క్'లో చిన్నారులకు యోగాసనాలు చెబుతుంటాడు. ఈ కార్యక్రమానికి 'వుఫ్ శాంతి' అని పేరు కూడా పెట్టారు. పిల్లలకు బొమ్మలంటే తెగ ఇష్టం కదా... అందుకే అడమ్... పెద్ద కుక్కబొమ్మలాంటి దుస్తులు వేసుకుని టెడ్డీబేర్‌లా వస్తాడు. కెమెరా ముందు అక్కడున్న చిన్నారులకు రకరకాల ఆసనాలు నేర్పిస్తాడు. మంచి మంచి విషయాలు చెబుతుంటాడు.

ప్రస్తుతం అక్కడ ప్రసారమయ్యే ఈ యోగా కార్యక్రమానికి ఆదరణ బాగా పెరిగిపోయిందట. అందుకే త్వరలో అమెరికా మొత్తం ప్రసారాలు చేయనున్నారు. ఫ్లోరిడాలో 'అతి చిన్న యోగా గురువు'గా పేరు తెచ్చేసుకుని ఫేస్‌బుక్‌ల్లాంటి వాటిల్లో వేల మంది అభిమానుల్ని తెచ్చేసుకున్నాడీ బుల్లి గురువు. అంతేకాదూ... చిన్నారుల ఆసుపత్రులకు వెళ్లి వాళ్లు సంతోషంగా ఉండటానికి సరదాగా యోగాసనాలు నేర్పిస్తున్నాడట.

■ ఇంతకీ అడమ్‌కీ యోగాపై ఆసక్తి ఎలా వచ్చింది?

అడమ్ వాళ్ల తాతయ్య 'నువ్వు నవ్వితే ప్రపంచమూ నవ్వుతుంది', 'నవ్వుతూ కృతజ్ఞతలు చెప్పాలి', 'మంచిగా ఆలోచిస్తే మంచే జరుగుతుంది' అనే మూడు మంత్రాలు చెప్పాడట. వాటి ప్రాముఖ్యతను అందరికీ చెప్పడానికి ఈ అబ్బాయి యోగా నేర్చుకుని పిల్లలకు చెప్పడం మొదలుపెట్టాడట. అడమ్ వాళ్ల అమ్మ రాసిన 'మై గ్రాండ్-డాగ్ వజ్ ఎ యోగా ఇన్‌స్ట్రక్టర్' పుస్తకానికి ఈ బుల్లి గురువు బొమ్మ కూడా వేశాడు. అచ్చం ఆ బొమ్మ వేషంలోనే తయారై టీవీలో యోగా చెప్పేస్తున్నాడన్నమాట.

■ మరి మనం చూడలేమా?

చక్కగా చూడొచ్చు. యూట్యూబ్‌లో ఈ కార్యక్రమానికి చెందిన వీడియోలున్నాయి. ఇంకా... త్వరలోనే యాపిల్ టీవీ, అమెజాన్ ఫైర్ టీవీ స్టిక్, సామ్‌సంగ్ స్మార్ట్ టెలివిజన్‌ల్లో ఈ యోగా గురువు కనిపించబోతున్నాడట.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quip = ఎగతాళి
- మాతృక = అసలు గ్రంథం

నవ్వుల జల్లులు!



బిట్టు: అక్కా! కంచంలో భోజనంతో పాటు రెండు స్పూన్లు కూడా వేశావెందుకు?

అక్క: నువ్వే కదరా రెండు స్పూన్లు నెయ్యి వెయ్యమన్నావు!

- డి. శ్రీలత, హైదరాబాద్

....

తల్లి: చింటూ! బొంబాయి రవ్వ తీసుకురా ఉప్మా చేసి పెడతా...

చింటు: ఇప్పుడు నేనొక్కడినే బొంబాయి వరకూ ఎలా వెళతానమ్మా!


- మా.శ్రీ. రాజు, పాల్వంచ



చిలిపి ప్రశ్న

తెల్లకోడిపుంజు గుడ్డు ఏ రంగులో ఉంటుంది?

- ఆర్. శ్యామల, హైదరాబాద్

కవలలేరి?

a

b

c

d


సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

2			4					
		6			7			3
	7	3	8	6		4		
4	2				1		3	
3				9				7
	6		2				9	8
		4		2	5	3	1	
6			3			5		
					4			2


రాయగలరా?


ఆధారాలతో ఆంగ్ల పదాలు రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ పదం వస్తుంది

1, 2, 3, 4, 5, 6

ఆధారాలు:
1. హంస 2. కోతి
3. ఎలుక 4. పాము
5. గుడ్లగూబ 6. గాడిద

దారేది?





ప్రశ్న : హరికేన్, టైఫూన్, సైక్లోన్, తుపాన్‌ల మధ్య తేడాలేమైనా ఉన్నాయా?
- టి. రజని, దేవరపల్లి

హరికేన్, తుపాన్‌ల మధ్య తేడాలేంటి?

జవాబు: ఇవన్నీ కూడా... మెల్లగా వీచే గాలిలో ఒక్కసారిగా మార్పులు రావడం ద్వారా గాలి వేగం మోతాదు పెరిగిపోవటం వల్ల తలెత్తే భారీ ప్రకృతి వైపరీత్యాలే. ఇవి పరిసరాల్ని నాగరిక జీవనాన్ని అతలాకుతలం చేస్తాయి. అయితే హరికేన్‌లు, టైఫూన్‌ల మధ్య తేడాని సాధారణంగా గాలి వేగాన్ని బట్టి విడమరుస్తారు. గాలివేగం గంటకు వంద కిలోమీటర్లను మించితే అది హరికేన్. గాలివేగం అంతకన్నా తక్కువగా ఉన్నట్లయితే టైఫూన్లు అంటారు. సైక్లోన్లు అంటే సముద్ర ఉపరితలంలో అల్పపీడన ద్రోణులు ఏర్పడ్డప్పుడు.... గాలి భూభాగం నుంచి సముద్రంలోకి వెళ్లి అక్కడ నీటి ఆవిరిని నింపుకుని తిరిగి తీర ప్రాంతాలకు చేరి ఉధృతమైన వర్షపాతానికి దారి తీస్తుంది. బంగాళాఖాతం, హిందూ మహా సముద్రాల్లో ఇలాంటి ద్రోణులు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. గాలిలో పీడనాలు మారినా లేదా సైక్లోన్ల ద్వారా పెనుగాలులు వీచినట్లయితే వాటిని తుపాన్లు అంటుంటారు. శాస్త్రీయంగా ఈ నాల్గింటి మధ్య కచ్చితమైన వ్యత్యాసం లేదు. అమెరికా, మధ్య అమెరికా ప్రజలు అన్ని రకాల గాలి దుమారాల్నీ హరికేన్‌లు, టైఫూన్లు అంటుంటారు. ఆసియాలోని మనం వీటిని తుపానులు, సైక్లోన్‌లు అంటాం.

- ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

జవాబులు: **రాయగలరా:** 1.Swan 2. Monkey 3. Rat 4. Snake 5. Owl 6. Donkey దాగిన పదం: Season **కవలలేరి:** a, c **చిలిపిప్రశ్న:** అసలు కోడి పుంజు గుడ్డే పెట్టదుగా!

సుడోకు:

2	5	1	4	3	9	7	8	6
8	4	6	1	5	7	9	2	3
9	7	3	8	6	2	4	5	1
4	2	9	7	8	1	6	3	5
3	1	8	5	9	6	2	4	7
5	6	7	2	4	3	1	9	8
7	8	4	6	2	5	3	1	9
6	9	2	3	1	8	5	7	4
1	3	5	9	7	4	8	6	2

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

కార్యాలయం విద్యుత్తు బిల్లు రూ.6 వేలు కట్టలేక సంబంధిత అధికారులకు నేడు, రేపు అంటూ కాలయాపన చేస్తున్న అధికారి ఒకరు.. కార్యాలయానికి సంబంధించి నిధుల లేమితో విద్యుత్తు, నెట్, ఇతర ఖర్చులకు అప్పులు చేసి ఖర్చుపెడుతున్న అధికారి మరొకరు.. విద్యుత్తు బకాయి కొంతకాలం కట్టకుండా ఆపవచ్చేమోగాని ఉన్న డబ్బుల్లో నెట్ బిల్లు మాత్రం కట్టమంటున్న మరొక మండల అధికారి ఇలా.. ఒక్కో మండలానికి సంబంధించి ఒక్కో అధికారి చెబుతున్న మాటలివి. ప్రభుత్వం దాదాపు ఏడాది కావస్తున్నా మండల పరిషత్ కార్యాలయాలకు సాధారణ నిధులు మంజూరు చేయలేదు. ఫలితంగా అధికారులు కార్యాలయాల నిర్వహణకు ఇబ్బందులు పడుతున్నారు. నిధులు ఎప్పుడొస్తాయా అని ఎదురుచూస్తున్న పరిస్థితి జిల్లాలోని మండల పరిషత్ కార్యాలయాల్లో నెలకొంది..

పేట మండల పరిషత్తు కార్యాలయం



- ఏడాది కావస్తున్నా మంజూరుకాని సాధారణ నిధులు
- పరిష్కారం కాని సమస్యలు
- బిల్లులు చెల్లించలేని వైనం

బిల్లుల భారం.. నిర్వహణ పూజ్యం

న్యూస్‌టుడే, నారాయణపేట గ్రామీణం

మండల పరిషత్ కార్యాలయాల నిర్వహణ, మండల పరిధిలోని గ్రామాల్లో చిన్న సమస్యల పరిష్కారానికిగాను వీలుగా ప్రతి ఆర్థిక సంవత్సర కాలానికిగాను సాధారణ నిధులు మంజూరు చేస్తూ వస్తోంది. ఒక్కో మండల జనాభా ప్రాతిపదికన ఒక్కో విధంగా ప్రతి మండలానికి నాలుగు విడతలుగా సాధారణ నిధులను ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు మంజూరు చేయడం జరుగుతుంది. అయితే దాదాపు ఏడాది కావస్తున్నా మహబూబ్‌నగర్ జిల్లాలో ఏ ఒక్క మండలానికి సాధారణ నిధులు మంజూరు చేయలేదు. ఏప్రిల్ 2016 నుంచి 2017 మార్చి వరకు గల ఆర్థిక సంవత్సరానికిగాను సాధారణ నిధులు మంజూరు చేయాల్సి ఉండగా ఆ నిధులను ఏప్రిల్ 2017-18 మార్చి ఆర్థిక సంవత్సరంలో కేవలం ఒక విడత నిధులను విడుదల చేసింది. కనీసం ఒక్కో మండలానికి దాదాపు రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల దాకా సాధారణ నిధులు రావల్సి ఉంది. ఏడాది కాలంగా సాధారణ నిధుల మంజూరు గురించి పాలకులు, ప్రభుత్వంగాని పట్టించుకోకపోవడంతో చాలా మండలాల్లో విద్యుత్తు బిల్లులు, నెట్ బిల్లు చెల్లించేందుకు మండల అధికారులు అష్టకష్టాలు పడుతున్నారు. కార్యాలయాల నిర్వహణకే నిధుల్లేవని ఇక గ్రామాల్లో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను ఏ విధంగా పరిష్కరించగల్గుతామని వాపోతున్నారు. అయితే కొన్ని మండలాల్లో మాత్రం సాధారణ నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ ఆచితూచి ఖర్చుచేయాల్సిన పరిస్థితి ఉందని, ఎప్పుడు మంజూరు అవుతాయో తెలియని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్తు బిల్లు బకాయి పెట్టాం..: కార్యాలయానికి సంబంధించి సాధారణ నిధులు రాలేదు. కేవలం రూ.5 వేల బ్యాలెన్స్ మాత్రమే ఉంది. విద్యుత్తు బకాయి రూ. 5 వేలకుపైగా ఉంది. నెట్ బిల్లు దాదాపు రూ.5 వేల వరకు వచ్చింది. ఉన్న నిధులతో నెట్ బిల్లు మాత్రమే కట్టాం. విద్యుత్తు బిల్లు తర్వాత చెల్లిస్తామని ఆ శాఖ అధికారులకు చెప్పాం. ప్రభుత్వం మంజూరు చేస్తే తప్ప ఖర్చు చేయలేని పరిస్థితి ఉంది.

- వెంకటయ్య, ఎంపీడీవో నారాయణపేట

మంజూరైతే పరిష్కారం అవుతాయి..: ల్లాలో ఒక్కచోట మాత్రమే కాదు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా మండల సాధారణ నిధులు మంజూరు చేయలేదు. జిల్లాలోనూ అదే పరిస్థితి. ప్రభుత్వం ఎప్పుడు మంజూరు చేస్తే వెంటనే మండలాలకు విడుదలచేస్తాం. మండల కార్యాలయాల నిర్వహణలో కొన్ని ఇబ్బందులు ఉండవచ్చు. మంజూరైతే సమస్య పరిష్కారమవుతుంది.

- కొమరయ్య, సీఈవో, జిల్లా పరిషత్ మహబూబ్‌నగర్

నీటి విడుదలను అడ్డుకున్న ఆయకట్టు రైతులు

నందిమళ్ల (అమరచింత), న్యూస్‌టుడే : అమరచింత మండలం నందిమళ్ల గ్రామ శివారులోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద బుధవారం సమాంతర కాలువకు నీటి విడుదలను పీజేపీ ఆయకట్టు దారుల సంఘం నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, బాలరాజు, గోవర్ధన్‌రెడ్డి, రాజు అడ్డుకున్నారు. బుధవారం ఉదయం భీమా ఫేజ్-2కు డీఈ రవికుమార్ ఆదేశంతో సిబ్బంది సమాంతర కాలువకు గేట్‌వాల్వ్‌లు తెరవడానికి వచ్చారు. ఈ విషయం రైతులకు తెలియడంతో కాలువ వద్దకు వచ్చి అడ్డుకుని వాగ్వాదానికి దిగారు. పీజేపీ డ్యాంలో 6 టీఎంసీల నీరు నిల్వ ఉండటంతో ఇప్పడే ఆయకట్టుదారులకు వారంబంధి పద్ధతిని అమలు చేస్తున్నట్లు చెప్పారు. జూరాల ప్రాజెక్టులో ఎల్ఆర్ లెవల్ ప్రకారం 317 అడుగులు నీటి నిల్వ ఉండాలన్నారు. ప్రాజెక్టుకు వరదలు లేకున్నా నీటిని ఎలా తీసుకుని వెళతారని ప్రశ్నించారు. ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటి మట్టం ఉన్నప్పుడే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేయడంతో అధికారులు వెళ్లిపోయారు. కార్యక్రమంలో మూలమళ్ల, నందిమళ్ల, నందిమళ్ల ఎక్స్‌రోడ్ రైతులు వెంకటన్న, సుధాకర్, రంగారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నిప్పంటించుకొని వివాహిత బలవన్మరణం



రామేశ్వరమ్మ (పాతచిత్రం)

బొల్లారం(వీపనగండ్ల), న్యూస్‌టుడే : వివాహేతర సంబంధం అంటగట్టి భర్త నిత్యం గొడవ పడుతున్నాడనే క్షణికావేశంలో ఓ మహిళ గుడిసెలో ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పటించుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం మండల పరిధిలోని బొల్లారంలో చోటుచేసుకొంది. ఇన్‌ఛార్జి ఎస్సై తిరుప్పాజీ, హెడ్‌కానిస్టేబుల్ గోపాల్‌రెడ్డి కథనం మేరకు.. బొల్లారంకు చెందిన వంక ఈదయ్య అదే గ్రామానికి చెందిన రామేశ్వరమ్మ (35)ను 11 ఏళ్ల క్రితం ప్రేమించి వివాహం చేసుకొన్నాడు. రామేశ్వరమ్మ ఇతరులతో ఫోన్లో మాట్లాడుతోందని భర్త అనుమానించాడు. వీరిద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్థాపానికి గురైన రామేశ్వరమ్మ బుధవారం మధ్యాహ్నం గుడిసెలోకి వెళ్లి ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొంది. గడియ వేసుకోవడంతో బయటివారు ఇంట్లోకి వెళ్లే పరిస్థితి లేకపోయింది. గుడిసె పూర్తిగా కాలిపోవడంతో తల, కొన్ని అవయవాలు మాత్రమే మిగిలాయి. సంఘటన స్థలాన్ని ఎస్సై, హెడ్ కానిస్టేబుల్ పరిశీలించారు. మృతురాలికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతురాలి తల్లి గుంత చెన్నమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మహిళ మృతి

బిజ్వార్(ఊట్కూరు), న్యూస్‌టుడే : ప్రమాదవశాత్తు కిరోసిన్ స్టౌవ్ పేలి మహిళ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. హెడ్‌కానిస్టేబుల్ గోపాల్‌రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట మండలం సింగారం గ్రామానికి చెందిన బసప్ప కుమార్తె పద్మమ్మ(22)ను ఊట్కూరు మండలం బిజ్వార్ గ్రామానికి చెందిన నర్సింహులతో 4 నెలల కిందట వివాహం జరిపించారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఇంట్లో కిరోసిన్ స్టౌపై వంట చేస్తుండగా పేలడంతో మంటలు ఒంటికి వ్యాపించడంతో తీవ్ర గాయాలపాలైంది. దీంతో కుటుంబ సభ్యులు నారాయణపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

కారు, ద్విచక్ర వాహనం ఢీ : యువకుడి మృతి



సంఘటనా స్థలంలో మృతదేహం అంతరచిత్రంలో అశోక్ (పాత)

టైరోడ్ (కృష్ణా), న్యూస్‌టుడే : కృష్ణా మండల పరిధిలోని సరిహద్దు చెక్‌పోస్టు సమీపంలో కృష్ణానది వంతెన వద్ద కారు, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొని మాగనూరు మండలం కొత్తపల్లికు చెందిన యువకుడు అశోక్(30) దుర్మరణం చెందాడు. కృష్ణా ఏఎస్ఐ చంద్రశేఖర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపల్లికి చెందిన అశోక్ , స్నేహితుడు సురేశ్ కర్ణాటకలోని రాయచూరుకు వెళ్లి వస్తూ కృష్ణానది వంతెన దాటుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న అశోక్ అక్కడికక్కడే మృతి చెందగా వెంకటేశ్ గాయపడ్డాడు. గాయపడ్డ సురేష్‌ను రాయచూరు లోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మృతుడు అశోక్‌కు భార్య నాగేశమ్మ, పదేళ్ల లోపు ముగ్గురు పిల్లలు ఉన్నారని కొత్తపల్లి సర్పంచి అంజప్పగౌడ తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

వర్షాభావంతో తగ్గిన వరిసాగు

అభంగపట్నం (కోయిలకొండ), న్యూస్‌టుడే : వర్షాభావ పరిస్థితులతో జిల్లాలో వరిసాగు విస్తీర్ణం తగ్గిందని జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకురాలు సుచరిత పేర్కొన్నారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పత్తి, కంది పంటలకు మేలు జరుగుతుందన్నారు. మొక్కజొన్న, జొన్న పంటలు నష్టం జరిగిందన్నారు. బుధవారం హరితహారంలో భాగంగా అభంగపట్నంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టేకు వేర్లు(స్టంప్) నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జేడీఏ మాట్లాడుతూ.. రైతులు ఏ పంటకు బీమా చేసుకుంటే వాటికే పరిహారం వచ్చే అవకాశం ఉందన్నారు. టేకు మొక్కల పెంపకంతో భవిష్యత్తులో రైతులకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని, ప్రతి రైతు నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలని కోరారు. జిల్లాలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 10 లక్షల టేకు వేర్లను పంపిణీ చేశామన్నారు. ప్రతి మండలానికి 1.50 లక్షల టేకు వేర్లను అందిస్తున్నామని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి వెంకటేష్, మండల ప్రత్యేకాధికారి సుధాకర్, తహశీల్దార్ సువర్ణరాజు, ఎంపీడీవో నవాజిరెడ్డి, ఎంఈవో నిరంజన్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి రాజేందర్ అగర్వాల్, ఈవోపీఆర్డీ వెంకటేశ్వర్లు, ఏఈవో హన్మంతు, ఉపాధి ఏపీవో నర్సయ్య, ఎంపీటీసీ కృష్ణయ్య, రైతులు, నాయకులు పాల్గొన్నారు.



రైతులకు టేకు వేర్లు అందిస్తున్న జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకురాలు సుచరిత

జనరల్ ఆస్పత్రి.. వైద్య కళాశాలను పరిశీలించిన ఎంసీఐ బృందం



ఆస్పత్రిలో వివరాలు సేకరిస్తున్న బృందం సభ్యులు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : మహబూబ్‌నగర్ జనరల్ ఆస్పత్రితోపాటు ప్రభుత్వ వైద్య కళాశాలను బుధవారం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందం పరిశీలించింది. ప్రొ.ధీరజ్‌సక్సేనా, ప్రొ.రాహుల్, ప్రొ. ఓపీ మిశ్రాల బృందం వచ్చింది. ఉదయం 9.15 గంటలకు వచ్చిన బృందం జనరల్ ఆస్పత్రికి ఇద్దరు, ప్రభుత్వ వైద్య కళాశాలకు ఒకరు వెళ్లారు. ఆస్పత్రితోపాటు వైద్య కళాశాలను పరిశీలించారు. ఆస్పత్రిలో రోగులు ఎక్కువగా ఉండడం చూసి బృందం సభ్యులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కొన్ని సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. మధ్యాహ్నం తరవాత ఆస్పత్రి, వైద్య కళాశాలలో ఉన్న వైద్యులు, సిబ్బందిని పరిశీలించారు. పరిశీలన అనంతరం మన్యంకొండకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం సైతం ఎంసీఐ బృందం ఆస్పత్రిలో పర్యటించి వివరాలు సేకరణ చేయనుంది. బృందానికి అవసరమైన సమాచారాన్ని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.అశోక్‌రెడ్డి, జనరల్ ఆస్పత్రి పర్యవేక్షకులు డా.రాంకిషన్, వైస్ ప్రిన్సిపల్ డా.సునందినిలు అందించారు.

ప్రతి గ్రామానికి డంపింగ్‌యార్డు

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : ప్రతి గ్రామానికి డంపింగ్‌యార్డు ఏర్పాటు చేసేలా ఎంపీడీవోలు, రెవెన్యూ అధికారులు పూర్తి సమన్వయంతో ముందుకు సాగాలని జిల్లా సంయుక్త కలెక్టర్ శివకుమార్‌నాయుడు సూచించారు. బుధవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లాలోని 26 మండలాల అధికారులతో దూరదృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 2 నుంచి 5 గుంటల లోపు డంపింగ్ యార్డు ఏర్పాటుకు స్థలాలు గుర్తించాలన్నారు. జిల్లాలో అటవీ విస్తీర్ణం పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు అవసరమైన ప్రభుత్వ భూములు రెవెన్యూ, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా గుర్తించాలన్నారు. ఆ సమగ్ర నివేదికలు గ్రామాలు, మండలాల వారిగా వెంటనే అందించాలని సూచించారు. రెవెన్యూ రికార్డుల సవరణల సమగ్ర నివేదికలపై సమీక్షిస్తూ రైతులు, పట్టాదారులకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు రాకుండా దస్త్రాల నవీకరణ చేపట్టేందుకు అన్ని విధాలుగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా గ్రామాల వారిగా పట్టాదారు, తండ్రి పేరు, సర్వే నంబరు, సబ్ డివిజన్ నంబరు సరిచేయాల్సిన వాటి వివరాలు సేకరించాలన్నారు. అనంతరం మండలాల వారీగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సాదాబైనామా, మ్యుటేషన్స్‌పై సమీక్షించారు. రెవెన్యూ పథకాల పురోగతిలో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.వెంకటేశ్వర్లు, డీఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, డీపీవో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఈ-విభాగం పర్యవేక్షకుడు కృష్ణమోహన్, డి-విభాగం పర్యవేక్షకుడు రమేశ్, ఈ-డివిజన్ మేనేజరు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



దూరదృశ్య సమీక్షలో సూచనలు చేస్తున్న జేసీ, చిత్రంలో జిల్లా అధికారులు

Junior Inter

STUDY PLAN

Zoology

Generally, the aim of a student joined in Intermediate Bi. P. group is to secure a seat in a reputed Medical College to study M.B.,B.S. or other allied Medical Course. To get a seat in M.B.,B.S. one has to face the National Eligibility Entrance Test (NEET) and secure a good rank. Hence, while preparing for Intermediate Public Examination (IPE), critical, analytical and planned study is required.

ప్రతిభ

Tips to tap good score...

In IPE, the Zoology Paper is for 60 marks. Out of the 60 marks, 20 marks are allocated for Very Short Answer Questions [VSAQ : 10 questions × 2 marks], 24 marks are allotted for Short Answer Questions [SAQ : 6 questions × 4 marks] and 16 marks for Long Answer Questions [LAQ : 2 questions × 8 marks]. The syllabus of Zoology is divided into 8 Units. Weightage (approximate) of Marks for each unit is given below:

S. No.	Unit	Marks Allocated
I	Diversity of Living World	06
II	Structural Organisation in Animals	10
III	Animal Diversity - I (Nonchordates)	06
IV	Animal Diversity - II (Chordates)	06
V	Locomotion and Reproduction in Protozoans	08
VI	Biology in Human Welfare	14
VII	*Periplaneta americana* (Type Study)	12
VIII	Ecology and Environment	14

- As there is no choice for VSAQ, all questions should be answered. To answer these questions, all topics are to be understood clearly, read thoroughly and remember the subject matter. Answer for these questions must be direct and brief. For example...

Q. A person is suffering from bowel irregularity and abdominal pain. His stools contains blood and mucus. Based on these symptoms, name the disease and the causative organism.

Ans. a. Disease : Intestinal amoebiasis / Amoebic dysentery.

b. Causative organism: *Entamoeba histolytica*

- Eight SAQ will be given. One has to answer any six in 15-20 lines each. Some questions are related to drawing the diagram and labelling also. Answer for some SAQ may not be in 20 lines and for some, it may be more than 20 lines. Hence, do not count the number of lines. Write the perfect and complete answer. If diagram is asked, draw it with a sharply pointed pencil and label the parts towards right side. If space is not sufficient, write on left side also. Generally diagrams are asked from the units II and VII.
- Regarding LAQ, three questions will be given. You have to answer any two which are familiar to you. Each answer should be in 45-60 lines. Illustrations are also necessary for these questions. This type of questions are selected from the units II, VI, VII and VIII.

Important...

- *Generally for IPE, the questions for public examination are selected from the list of questions given at the end of each unit of BIE / Telugu Akademi Text Book.*
- *While preparing a unit, first read LAQ. They cover some SAQ and VSAQ.*
- *Then read remaining SAQ. They cover some VSAQ. Then read the remaining VSAQ.*



Writer:
K. Sreeramulu
Subject Expert

Syllabus and Questions

I. Zoology - Diversity of Living World

- Generally a two marks question will be given from this unit from branches of Zoology, species, nomenclature etc.
- Four marks question is generally given from basic concepts of classification, species concept and biodiversity.

II. Structural Organisation in animals

- From the topics symmetry-types, body cavity-types two and four marks questions are common. From animal tissues, two and four marks, diagram related questions and sometimes eight marks question may be asked.

III. Animal Diversity - I


- This unit is related to the characters and classification of non-chordates. Two and four marks questions are asked from this unit.
- To study the characters, classification; characters of different classes and examples - one has to prepare tables with the help of your text book. Hence, it becomes easy to remember the features and examples.

IV. Animal Diversity - II


- From this unit two and four marks questions are asked from the characters, classification and examples of chordates.
- As in unit III, prepare tables with the help of your text book. So that it becomes easy to remember the things.

V. Locomotion and reproduction in protozoans

- Generally two and four marks questions will be given from this unit.
- Prepare tables regarding locomotory organelles and examples of protozoans and study them.
- Study the mechanisms of locomotion.
- Practice the diagrams of *Euglena* and *Paramoecium*.
- Read the transverse and longitudinal binary fission and definition of conjugation.



Euglena




Paramoecium

VI. Biology in Human welfare


- As more marks are allocated to this unit, concentrate much on this unit.
- Study the types of parasites, hosts, effects of parasites on their hosts thoroughly.
- Keep special attention on structure, life history and pathogenecity of *Entamoeba histolytica*, *Plasmodium*, *Ascaris* and *Wuchereria*.
- Also study the symptoms, causative organism and control of typhoid, Pneumonia, common cold and ring worm disease besides TDA abuse.
- All the three types of questions will be given in this unit.

VII. *Periplaneta americana* (Cockroach)

- This unit contains structure, locomotion and body systems of cockroach.
- From the body systems eight marks question may be asked.
- Practice all diagrams thoroughly for a four marks question.
- As this unit is also allocated by more marks, much attention is needed.



Salivary glands of Cockroach



Mouth parts of Cockroach

VIII. Ecology and Environment

- Like units VI and VII, for this unit also more marks are allotted. At the same time, quantity of subject matter is also more.
- As all the topics are related the activities going on around us, understanding these topics is very easy and interesting also.
- Different definitions, abiotic factors in ecosystem and their effects on organisms; population interactions, adaptations, food chains, food web, energy flow, nutrient cycles, pollution etc. need special attention.
- All the three types of questions will be given in this unit.
- While reading concentrate your mind on the Lesson. Victory is yours.

Remember...

- ✓ You have to read more and more. To acquire good knowledge on particular topics you have to read more. Make note of points of what you read. Because it's all about Latin and Greek terms and terminologies in Zoology.
- ✓ Get the latest edition of Zoology Text Book Published by the Telugu Akademi / Board of Intermediate Education for reference and thorough study of the topics.
- ✓ You have to practice a much. Write the answers again and again. It seems laborious and old fashioned but one advantage through practice is you can improve your writing skills and your writing speed increases.
- ✓ An important aspect in Zoology is diagrams. Diagrams are the key factors during your exam preparation. If you study a topic straight, you might not understand it, but with diagram, the same concept can understood well. And during exams, one method which would more appropriate is, draw the diagram first, you can explain the concept easily referring to the diagram, chances of missing the points will be less.
- ✓ Develop patience. Every concept cannot be easily understood. If any concept is taking more time, leave it and begin with easy one. It will build your confidence and you can take on the earlier concept with ease.
- ✓ Start preparing as early as possible. Do not wait till the end. Opening the book at the last moment makes you panic and results in great disappointment.

Send your feedback to
pratibhadesk@eenadu.net

For Tenth, Intermediate Study material please visit...
www.eenadupratibha.net

ప్రతిభ

భారతదేశంలోని ఆర్థిక సంస్కరణలను మూడు ప్రతిపాదనలకు సంబంధించిన అంశంగా పరిగణించాలి. అవి: ప్రయివేటీకరణ, సరళీకృత విధానాల అమలు, ప్రపంచీకరణ. ప్రయివేటీకరణ - ప్రభుత్వరంగ సంస్థలు, విధులను ప్రయివేటు రంగపరం చేయడాన్ని తెలుపుతుంది. సరళీకృత విధానాలు - ప్రభుత్వ ఆంక్షలు, నియంత్రణలను సడలించి పారిశ్రామిక, ద్రవ్య, విత్త, విదేశీ విధానం, విదేశీ పెట్టుబడుల్లో ఉదార వైఖరిని పాటించడాన్ని వివరిస్తాయి. ప్రపంచీకరణ - మూలధనం, సాంకేతిక విజ్ఞానం, వస్తుసేవలు, శ్రామిక గమనశీలతపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛా విధానం ద్వారా 'విశ్వ గ్రామానికి' మార్గం సుగమం చేయడాన్ని సూచిస్తుంది.

ప్రపంచీకరణ అంటే ఏమిటి...?

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ



రచయిత
సీహెచ్. వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు

సంస్కరణలకు పూర్వం భారతదేశంలో వృద్ధిరేటు అల్పంగా, అసంతృప్తికరంగా ఉండేది. దీనికి కారణం ప్రభుత్వరంగ సంస్థల అసమర్థత, ప్రయివేటు రంగంపై నియంత్రణలు, విదేశీ మూలధనం, విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆంక్షలు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో 1991 ప్రారంభంలో భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 దశకంలో భారత ప్రభుత్వం అమలు చేసిన సురక్షితంకాని స్థూల ఆర్థిక విధానాలే ఆర్థిక అసమతౌల్యానికి దారితీశాయి. 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 5.1 శాతంగా ఉన్న కోశలోటు 1990-91 నాటికి 7.8 శాతానికి చేరుకుంది. ఈ లోటు సర్దుబాటు కోసం ప్రభుత్వం దేశీయ రుణ సమీకరణ చేసింది. 1980-81 లో ఈ రుణం స్థూల దేశీయోత్పత్తిలో 30 శాతం కాగా, 1990-91 నాటికి 50 శాతానికి చేరింది. ఇంతేకాకుండా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు కరెంట్ ఖాతా లోటు 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 1.39 శాతం లేదా 2 బిలియన్ డాలర్లు కాగా, 1990-91 నాటికి 3.9 శాతం లేదా 9.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ విపత్కర పరిణామాల కారణంగా భారత ప్రభుత్వ విదేశీ రుణం 1980-81 లో జీడీపీలో 12 శాతం ఉండగా, 1990-91 నాటికి 23 శాతానికి చేరింది. విదేశీ మారక నిధులు కేవలం ఒక వారానికి సరిపడే దిగుమతుల స్థాయికి పడిపోయాయి. ద్రవ్యోల్బణం 1980-81 లో 6.7 శాతం నమోదు కాగా 1990-91 నాటికి 10 శాతానికి చేరుకుంది. దీనికి తోడు 1990 ఆఖరి దశకంలో ఏర్పడిన గల్ఫ్ సంక్షోభం పెట్రోలు ధరల పెరుగుదలకు కారణమై ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్ర స్థాయికి చేర్చింది.

ఆర్థిక సంక్షోభాన్ని నివారించి అంతర్గత, బహిర్గత నమ్మకపు స్థాయిని నిలబెట్టుకోవడానికి అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చొరవతో 1991 లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. అందుకే వీటిని 'రావు-మన్మోహన్ నమూనా' అని కూడా పిలుస్తారు. ఈ సంస్కరణల ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చెప్పుకోదగ్గ స్థాయిలో విధానపరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రపంచస్థాయిలో దేశం శీఘ్రతర ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ (LPG) విధానాన్ని అమలు చేసింది.

ఆర్థిక సంస్కరణల లక్ష్యాలు

ఎ) కోశ లోటును, రెవెన్యూ లోటును తగ్గించడం.
బి) ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రయివేటు రంగానికి అప్పగించడం.
సి) పారిశ్రామిక లైసెన్సులు ఎత్తివేయడం.
డి) విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, విదేశీ వ్యాపారంలో సుంకాలు, కోటాలు ఎత్తివేయడం.
ఇ) ఆర్థిక వృద్ధిరేటును పెంచడం.
ఎఫ్) సంపూర్ణ ఉద్యోగితను సాధించడానికి ఉపాధిని విస్తరించడం.
జి) పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడం.
హెచ్) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభాను తగ్గించడం.
ఐ) ప్రాంతీయ అసమానతలు తగ్గించడం.

సంస్కరణల్లోని ముఖ్యాంశాలు

1980 వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, విదేశీ మూలధనంపై ఆంక్షలను సడలించడానికి ప్రయత్నించినప్పటికీ, పూర్తిస్థాయి సంస్కరణలు మాత్రం 1991 లోనే జరిగాయి. ఈ నూతన ఆర్థిక సంస్కరణలను రెండు విధాలుగా చెప్పవచ్చు. 1) స్వల్పకాలానికి సంబంధించిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు, 2) దీర్ఘకాలానికి సంబంధించిన నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు.

స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు

ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించిన ఈ చర్యలనే డిమాండ్ నిర్వహణ చర్యలు అంటారు. దీనిలో భాగంగా ద్రవ్య సప్లయ్‌ని తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, కోశ సర్దుబాటు చర్యల్లో భాగంగా రాబడిని పెంచి, వ్యయాలను తగ్గించడం, విదేశీ చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు మూల్యహీనీకరణ లాంటి చర్యలను సూచించారు.

వీటిలో ప్రధానంగా పన్ను రాబడిని పెంచేందుకు 1991, 1998 లలో రాజా చెల్లయ్య కమిటీని, ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు 2000 లో గీతాకృష్ణన్ కమిషన్‌ను నియమించారు. ఇవేకాకుండా పన్నేతర రాబడిని పెంచేందుకు నీటిపారుదల, విద్యుత్, రోడ్లు మొదలైన వాటిపై యూజర్ చార్జీలు విధించారు. కోశలోటును తగ్గించేందుకు భారత ప్రభుత్వం 2003 లో 'కోశ సంస్కరణల బడ్జెటరీ నిర్వహణ చట్టాన్ని' (FRBM) ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాలు రెవెన్యూ లోటును 2008–09 నాటికి 0 శాతానికి, కోశలోటును 3 శాతానికి తగ్గించగలగాలి. ఈవిధంగా తగ్గించిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. విదేశీ వ్యాపార చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు 1991 జులై 1, 3 తేదీల్లో రెండు సార్లు మూల్యహీనీకరణ (18% నుంచి 19% మేరకు) చేశారు.

నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు

ఇవి దీర్ఘ కాలానికి చెందినవి. సప్లయ్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి. దీనిలో భాగంగానే భారత ప్రభుత్వం సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ అనే మూడు విధానాలను ప్రవేశ పెట్టడానికి కృషిచేసింది.

సరళీకరణ (Liberalisation)

ప్రభుత్వం నియంత్రిత, కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛను కల్పించడాన్ని 'సరళీకరణ' అంటారు. అంటే ప్రభుత్వ జోక్యం తగ్గించి, మార్కెట్ శక్తులకు స్వేచ్ఛను కల్పించడం. లైసెన్సులు, పెట్టుబడి లాంటి విషయాల్లో సరళీకరణ వైపు మొగ్గుచూపారు. సంస్కరణలకు పూర్వం ఏ పరిశ్రమ స్థాపించాలన్నా ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందాల్సి వచ్చేది. కానీ, 1991 ఆర్థిక సంస్కరణల్లో భాగంగా, సరళీకరణ విధానం ద్వారా 18 రకాల పరిశ్రమలు మినహా మిగతా వాటికి లైసెన్సులు ఎత్తివేశారు. ప్రస్తుతం వీటి సంఖ్యను ఆల్కహాలు, సిగరెట్లు, ప్రమాదకర రసాయనాలు, రక్షణ పరికరాలు, పారిశ్రామిక పేలుడు పదార్థాల్లాంటి 5 పరిశ్రమలకు పరిమితం చేశారు.

విదేశీ పెట్టుబడులపై పరిమితిని సవరించారు. 49 శాతం అనే పరిమితిని ఎత్తివేశారు. చాలా పరిశ్రమల్లో 74 శాతం వరకు, కొన్ని గుర్తించిన పరిశ్రమల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు. గనులు, పోర్టులు, టూరిజం, తేయాకు, కాఫీ, రబ్బరు లాంటి తోట పంటలు, కొరియర్ సేవలు లాంటి వాటిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు.

ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం (MRTP) పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవరోధంగా మారిందని గుర్తించి సరళీకరణలో భాగంగా దీన్ని సవరించారు. మౌలిక రంగాలను ప్రభుత్వ రంగానికి పరిమితం చేసి, ఇతర పరిశ్రమల్లో ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించారు. పారిశ్రామిక తీర్మానాల్లో పరిశ్రమలను అత్యంత ప్రభావితం చేసిన వాటిలో 1991, జులై 24 న ప్రవేశపెట్టిన తీర్మానం ప్రధానమైంది. ప్రపంచీకరణ భావాలు దీనిపై ప్రభావం చూపాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడానికి విధానాలను సరళతరం చేశారు. 1991 నుంచి విదేశీ మారక నియంత్రణ చట్టాన్ని (FERA) సడలిస్తూ, విదేశాల్లో భారతీయులు జరిపే లావాదేవీల విషయంలో స్వేచ్ఛను పెంచారు. చివరకు FERA ను 1999 లో విదేశీ మారక నిర్వహణ చట్టం (FEMA) గా మార్చారు. FEMA ను 2000 జూన్ 1 నుంచి అమల్లోకి తెచ్చారు.

ప్రయివేటీకరణ (Privatisation)

గత రెండున్నర దశాబ్దాలుగా ఎంతో ప్రాచుర్యం పొందిన పదం ప్రయివేటీకరణ. దీనికి అర్థం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే కార్యకలాపాల నుంచి ప్రభుత్వం వైదొలగి, మార్కెట్ వ్యవస్థను పటిష్టం చేయడం. పబ్లిక్ సంస్థల యాజమాన్యం, నిర్వహణ భారాన్ని ప్రయివేటుపరం చేసే ప్రయివేటీకరణ ప్రక్రియను 1969 లో ఆచార్య పీటర్ డ్రకర్ తన 'The Age of Discontinuity' లో ప్రస్తావించారు. 1980 లో మార్గరెట్ థాచర్ ఇంగ్లండ్‌లో పబ్లిక్ రంగ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియ చేపట్టడంతో ఈ భావన ప్రాచుర్యంలోకి వచ్చింది.

1980 లలో మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రయివేటీకరణ ప్రవేశ పెట్టినప్పటికీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు, దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం కారణంగా 1991 లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రయివేటీకరణ ప్రక్రియకు పెద్దపీట వేసింది. పబ్లిక్‌రంగ సంస్థల యాజమాన్యం, ఆస్తులు ప్రయివేటుపరం చేయడం వల్ల సంస్థ యాజమాన్య సామర్థ్యం మెరుగుపడి, ఆర్థిక సమర్థత పెరుగుతుందన్న వాదం బలపడింది.

ప్రయివేటీకరణ ప్రక్రియను మన దేశంలో Disinvestment, ఇంగ్లండ్‌లో Denationalisation, ఆస్ట్రేలియాలో Prioritisations, బొలీవియాలో Industrial transition, బ్రెజిల్‌లో Destatisations, న్యూజిలాండ్‌లో Assets Sales Programme అనే భావనల ద్వారా అమలుచేస్తున్నారు.

1991 లో ప్రయివేటీకరణలో భాగంగా ప్రభుత్వానికి కేటాయించిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి అప్పగించారు. తద్వారా ప్రభుత్వ రంగానికి కేటాయించిన పరిశ్రమలను 8 కి తగ్గించారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల సంఖ్యను 2 కి తగ్గించారు. అణుశక్తి, రైల్వే రవాణా మినహా మిగతా అన్ని పరిశ్రమలను ప్రయివేటు రంగంలో స్థాపించుకోవచ్చు.

ప్రయివేటీకరణలో భాగంగానే ప్రభుత్వరంగ సంస్థల్లోని పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని రూపొందించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రభుత్వానికి ఉన్న వాటాలను ప్రజలకు, సంస్థలకు, మ్యూచువల్ ఫండ్స్‌కు అమ్మివేయడాన్ని 'పెట్టుబడుల ఉపసంహరణ' (Disinvestment) అంటారు. వ్యూహాత్మకంకాని ప్రభుత్వరంగ సంస్థల్లో భారీగా పేరుకుపోయిన ప్రభుత్వ వనరులను సాంఘిక రంగం వైపు మళ్లించడం, మితిమీరుతున్న ప్రభుత్వ రుణ భారాన్ని తగ్గించే లక్ష్యంతో పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ప్రవేశపెట్టారు. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చిన నిధులను 75 శాతం సాంఘిక సేవలపై, మిగిలిన 25 శాతం లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెడతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ప్రభుత్వం అనుసరించే సరైన పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహాన్ని సూచించమని ప్రొఫెసర్ రంగరాజన్ అధ్యక్షతన 1992 లో కమిటీని నియమించారు. అదేవిధంగా దీర్ఘకాలంలో ఉత్తమమైన పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని సూచించేందుకు జి.వి. రామకృష్ణ అధ్యక్షతన 1996 లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను నియమించారు. తర్వాత దీన్ని పునర్ వ్యవస్థీకరించి ఆర్.హెచ్. పాటిల్ అధ్యక్షతన కమిషన్‌ను నియమించారు. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం 2000 లో పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

ప్రపంచీకరణ (Globalisation)

వస్తుసేవలు, మూలధనం, సాంకేతిక విజ్ఞానం, శ్రామికుల ప్రవాహానికి ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేసే ప్రక్రియను ప్రపంచీకరణగా వ్యవహరిస్తారు. ప్రపంచీకరణ నాలుగు అంశాల పరిధిలో జరుగుతుంది.

ఎ) వాణిజ్య అవరోధాలు తగ్గించి, వివిధ దేశాల మధ్య వస్తుసేవల ప్రవాహానికి ఉన్న ఇబ్బందులను తొలగించడం.
బి) సాంకేతిక విజ్ఞాన ప్రవాహానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడం.
సి) మూలధన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించడం.
డి) శ్రామిక గమనశీలతను పెంచడానికి అనుకూలంగా ప్రోత్సహించడం.

ఆచార్య జగదీశ్ భగవతి 'దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేసి వ్యాపారం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాల మూలధనం, మానవ వనరులు, సాంకేతిక విజ్ఞాన ప్రవాహాన్ని కొనసాగించడాన్ని స్వేచ్ఛా ఆర్థిక ప్రపంచీకరణ'గా నిర్వచించారు. 'దేశాల రాజకీయ సరిహద్దులను దాటి ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడమే ప్రపంచీకరణ' అని దీపక్ నాయర్ నిర్వచించారు.

ప్రపంచీకరణ లక్షణాలు

ఎ) అంతర్జాతీయ ద్రవ్య వ్యవహారాల్లో వేగవంతమైన వృద్ధి.
బి) వ్యాపార రంగంలో వృద్ధి వేగం సాధించడం, ప్రత్యేకించి బహుళజాతి సంస్థల వ్యాపార వృద్ధి.
సి) బహుళ జాతి సంస్థల ద్వారా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పెరుగుదల.
డి) గ్లోబల్ మార్కెట్ల ఆవిర్భావం.
ఇ) రవాణా, కమ్యూనికేషన్ రంగాల శీఘ్రతర వృద్ధి వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం.

ప్రపంచీకరణ దిశగా చర్యలు

భారతదేశం ప్రపంచీకరణ దిశగా మూడు ముఖ్యమైన చర్యలను చేపట్టింది. i) రూపాయి బహిర్గత విలువ సవరణ, రూపాయి పరివర్తనం.
ii) దిగుమతుల సరళీకరణ.
iii) వివిధ దేశీయ ఉత్పత్తి రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.

విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో ప్రభుత్వ జోక్యం లేకుండా డిమాండ్, సప్లయ్ శక్తుల ద్వారా ద్రవ్యం విలువను నిర్ణయించడాన్ని ప్రపంచీకరణ ప్రక్రియలో అతి ముఖ్యమైన చర్యగా పరిగణిస్తున్నారు. 1991 లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత రూపాయిని పరివర్తనం చేసే ప్రయత్నం జరిగింది. ఈ దిశగా భారత ప్రభుత్వం రెండు దశల్లో జులై 1, 3 తేదీల్లో రూపాయి విలువను 18-19 శాతం వరకు తగ్గించి, మూల్యహీనీకరణ చేసింది.

ఆ తర్వాత సంపూర్ణ పరివర్తనం (Full Convertability) లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నంలో పురోగమన చర్యలు చేపట్టింది. 1992-93 బడ్జెట్‌లో పాక్షిక పరివర్తనం ద్వారా ద్వంద్వ మారకరేటు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిలో 40 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను అధికార రేటు వద్ద, మిగిలిన 60 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద ఎగుమతిదారులు పరివర్తనం చేసుకున్నారు. 1993-94 బడ్జెట్‌లో వాణిజ్య ఖాతా లావాదేవీల ద్వారా పొందిన మారకపు ద్రవ్యాన్ని సంపూర్ణంగా (మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద) పరివర్తనం చేసుకునే అవకాశం కల్పించింది. 1994 ఆగస్టు 19 న వర్తమాన ఖాతా లావాదేవీలకు సంపూర్ణ పరివర్తనాన్ని ప్రవేశపెట్టింది.

రామన్‌పాడులో 1,020.8 అడుగులు

మదనాపురం, న్యూస్‌టుడే : వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని రామన్‌పాడ్ జలాశయంలో బుధవారం నాటికి ప్రాజెక్టులో 1,020.8 అడుగుల నీటిమట్టం ఉన్నట్లు ప్రాజెక్టు ఏఈఈ మహేష్ తెలిపారు. జూరాల ప్రాజెక్టు నుంచి 1190 కూసెక్కుల నీరు విడుదల అవుతోందని ఆయన వివరించారు. ఉమ్మడి జిల్లా తాగునీటి అవసరాలకు 20 కూసెక్కులు వినియోగిస్తున్నట్లు ఆయన వివరించారు.

మైనార్టీలు ప్రయోజకులై ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలి

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీలు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలన్న సదుద్దేశంతో మైనారిటీ గురుకులాలను నెలకొల్పిందని, ప్రతి పిల్లవాడు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగినపుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని టిమ్రిస్ విజిలెన్స్ అధికారి ఎంఎ ఖుద్దూస్ అన్నారు. బుధవారం జేపీఎన్‌ఈఎస్ మైనారిటీ గురుకుల-3 పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడారు. మేము చదువుకునే రోజుల్లో ఇలాంటి అధునాతత వసతులు లేవని పేర్కొన్నారు. భోజనం, వసతి, ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్యాబుద్ధులు అందిస్తున్నారని వీటన్నిటిని సద్వినియోగం చేసుకొని ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ కృష్ణుడు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను సద్వినియోగం చేసుకొని చిన్నారులు బాగా చదువుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. గురుకులంలో అందిస్తున్న విద్య, క్రీడలు, భోజన తదితరాల గురించి వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గిరిజ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఖుద్దూస్

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** శతక శంఖారావం ముగింపు మహోత్సవం... 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** విద్యాగణపతి ప్రత్యేకత ఏమిటి? వ్యాపారం పెరగడానికి గణేశ శ్రీవాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా: పాడుతా తీయగా...** (వినీత్, హీరా).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు **'వంకాయ బజ్జీ కూర',** మీచేతి వంట **'పెసల పులావ్',** **'మేథి క్యారెట్ ఫ్రై',** జస్ట్ ఎ మినిట్ **'బేసిన్ బర్ఫీ'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2** (రిపీట్), 05-30: **ఆడాళ్లా మజాకా:** రావులపాలెం అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో..., 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** మనసారా నవ్వుకోవడానికి మంచి సమయం..., 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 ఆనందో బ్రహ్మ రిపీట్

01:15 డిజె రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 పోవే..పోరా

09:00 పటాస్

09:30 మైకేల్ మదన్ కామరాజు

09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్

10:00 ఆనందో బ్రహ్మ

10:15 డిజె

10:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)

★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)

★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)

★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)

★ హెల్దీ & టేస్టీ - (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)

★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)

★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)

★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).

★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)

★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మిస్ 420 (అశ్వని నాచప్ప, రాజ్‌కుమార్), 10-00: మార్నింగ్ షో: రాధా కల్యాణం (రాధిక, చంద్రమోహన్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: పోకిరి రాజా (వెంకటేశ్, రోజా), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఖబడ్దార్ (సాయికుమార్, భావన), రాత్రి: 7-00: ఫస్ట్ షో: బుద్ధిమంతుడు (ఏఎన్నార్), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ చికెన్ నగ్గెట్స్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు - చిట్టి చెగోడీలు & పులిహోర, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు - స్వీట్ పన్నీర్ బుర్జీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) - డైజెస్టివ్ డ్రింక్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - గన్ పౌడర్ & ఇడ్లీ, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - డ్రై ఫ్రూట్స్ సుజీయాం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ - రామ్ లడ్డూ, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బ్రేక్‌ఫాస్ట్ ఉప్మా, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ప్రాన్స్ అండ్ బేబీకార్న్ కట్‌లెట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మిక్స్డ్ క్యూసైన్) - లాంబ్ స్కీవర్స్ & జింజర్ గార్లిక్ ఆసియన్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - చికెన్ మిర్చి బజ్జీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ - కోల్హాపూరి పన్నీర్, మ.2.30: చోటా షెఫ్ - చికెన్ చీజ్, మ.5.15: స్నాక్స్ - పన్నీర్ చీజ్ తవ రోటి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **లాలిజో పాపాయి, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధివినాయక స్వామి మందిరం, ప్రభాదేవి, ముంబయి, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ అష్టవినాయక దర్శనం, మహారాష్ట్ర, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 31-08-2017

SVBC TTD

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రీపీట్), **సాయంత్రం:** 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాస గద్యం + లక్ష్మీనరసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - కర్నాటక, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం అశ్వమేధపర్వం.

భక్తి TV

ఉదయం: 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందే హాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శ్రీగణేశస్తోత్రం, 05-30 సాయి గీతామృతం, 06-00 సద్గురు స్తోత్రం, 07-00 భక్తివిశేషాలు, **రాత్రి:** 07-30 అమృతకలశం, 08-00 మహాగణపతిం(లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై..జై..గణేశా., 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: త్రిపుర, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా:పంచాక్షరి.

మా

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: **రాజా రాణి, మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: అందరివాడు, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ఇంగ్లీష్ పెళ్లాం ఈస్ట్ గోదావరి మొగుడు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: వీడే, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 09-30 సినిమా: జేమ్స్‌బాండ్.


పత్తిలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు

తెలంగాణలో ఖరీఫ్‌లో పత్తిని ప్రధాన పంటగా లక్షల హెక్టార్లలో సాగు చేస్తున్నారు. జూన్ మొదటి పక్షం నుంచే ఈ పంటను విత్తుకున్నారు. ప్రస్తుతం పైరు పలు దశల్లో ఉంది. ప్రతికూల పరిస్థితుల్లో పత్తి పైరుపై తొలి దశలో ఆశించేచీడపీడలతో నష్టం ఎక్కువగా ఉంటుంది. వీటి నివారణ, ఎరువుల వాడకం వివరాలను నిర్మల్ జిల్లా భైంసా వ్యవసాయ సహాయ సంచాలకుడు అమరేశ్‌కుమార్ వివరించారు.

★ ఇటీవలి వర్షాలకు నేలలో తేమ పెరిగి, మొక్కలు వడలిపోతున్నాయి. నల్లరేగడి భూముల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. దీనిని అధిగమించేందుకు తోటలో వర్షపు నీరు నిల్వకుండా చూడాలి. ఒక లీటరు నీటికి 3 గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్ గాని, 2 గ్రాములు రిడోమిల్ గాని కలిపి మొక్కల వేర్లు తడిచేలా మొదళ్ల వద్ద పిచికారి చేయాలి.

రసంపీల్చే పురుగులు..

★ చేలో పేనుబంక ఆశించిన మొక్కలు 10-20 శాతం, పచ్చదోమలు ఆకుకు 2, తెల్లదోమలు



మొక్క కాండంపై పిండినల్లులు

20, తామర పురుగులు ఆకుకు 10 ఉంటే పంటకు అధికంగా నష్టం వాటిల్లుతుంది. తొలి దశలో రసంపీల్చే పురుగుల వల్ల అధికంగా నష్టం వాటిల్లుతుంది. అలాంటి పైర్లకు కాండం పూత అవసరం. పైరు 20, 40, 60 రోజులకు కాండం పూత ఆచరించాలి. ఒక పాలు మోనోక్రొటోఫాస్ లేదా మిథైల్ డెమటాన్, నాలుగు పాళ్లు నీరు లేదా ఒక పాలు ఇమిడాక్లోప్రిడ్ 200 ఎస్.ఎల్, 20 పాళ్లు నీరు కలిపిన ద్రావణాన్ని మొక్కల లేత కాండంపై పూత పూయాలి. అవసరాన్ని బట్టి లీటరు నీటికి మోనోక్రొటోఫాస్ 1.5 మి.లీ. లేదా మిథైల్ డెమటాన్ 2 మి.లీ. లీటరు నీటికి వంతున కలిపి పిచికారి చేయాలి.

★ పిండి పురుగులు లేత ఆకులు, కొమ్మల నుంచి రసాన్ని పీలుస్తాయి. ఇవి ఆకులపై విసర్జించిన పదార్థంపై మసి తెగులు వ్యాపించి మొక్కలు వడలిపోతాయి. ఈ పురుగుల నివారణకు గట్లపైన, అడవి బెండ, పార్థీనియం, చిలుకముక్కుఆకు వంటి కలుపు మొక్కలను తొలగించాలి. పిండి పురుగులు ఆశించిన మొక్కలను నాశనం చేయాలి. పురుగుల విసర్జితాలపై నల్ల చీమలు ఆశిస్తాయి. చీమల ఉనికి ఆధారంగా పిండి పురుగులు ఆశించినట్లు సులభంగా గుర్తించవచ్చు. పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు మిథైల్ పెరాథియన్ 2 మి.లీ. లేదా ట్రయిజోఫాస్ 2 మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు + 0.5 మి.లీ శాండోవిట్, లీటరు నీటికి వంతున కలిపి చేతిపంపుతో పిచికారి చేయాలి.



పేనుబంక ఆశించిన మొక్క

★ అధికంగా బీటీ రకాలనే సాగు చేసినందున రసంపీల్చే పురుగులు మినహా మిగతా చీడపీడల ఉధృతి తక్కువగానే ఉంది. 10 కిలోల వేపగింజల పొడిని రాత్రంతా నీటిలో నానబెట్టి మరుసటి రోజు దీని కషాయాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే రసంపీల్చే పురుగులు పైరు దరిచేరవు.

దిగుబడి పెంచే చర్యలు

★ పైరు 90-100 రోజుల వయసులో మొక్కల లేత చిగుర్లను తుంచి వెయ్యాలి. దీనివల్ల పక్క కొమ్మలు ఎక్కువగా వచ్చి పూత, కాత అధికంగా వస్తుంది. చిగుర్లపై పెట్టిన శనగపచ్చ పురుగుల గుడ్లు నశించి పైరుపై పురుగుల ఉధృతి తగ్గుతుంది. పత్తిలో కంచె పంటలు, ఆకర్షక పంటలు, అంతర పంటల సాగుతో పురుగులను చాలా వరకు అరికట్టవచ్చు.

★ చాలా మంది రైతులు ప్రస్తుతం భాస్వరం, కాంప్లెక్స్ ఎరువులను పైపాటుగా వేస్తున్నారు. భాస్వరాన్ని దుక్కిలోనే వేయాలి. పైపాటుగా భాస్వరాన్ని వేస్తే ఎరువు వృథా అవుతుంది. ఎకరాకు 48 కిలోల నత్రజని, 24 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను మాత్రమే పైపాటుగా వేయాలి. యూరియాతో కలిసి ఉన్న పొటాష్‌ను కూడా ఎరువులో పోషకాల మోతాదును సరిచూసి పంటకు పైపాటుగా వేయవచ్చు.

– న్యూస్‌టుడే, కుంటాల

విద్యుదుత్పత్తికి సర్వం సిద్ధం



దిగువ జూరాల జల విద్యుత్తు కేంద్రం

- 12 టర్బైన్లతో ఏర్పాట్లు చేసిన అధికారులు
- దిగువ జూరాలలో తొలిసారిగా పూర్తిస్థాయిలో..
- శ్రీశైలం భూగర్భ కేంద్రంలోనూ సన్నాహాలు పూర్తి


మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో గత శనివారం నుంచి భారీ వర్షాలు కురుస్తుండటంతో ఆల్మట్టి, నారాయణపూర్, ఉజని, తుంగభద్ర ప్రాజెక్టులకు బుధవారం నుంచి వరద రావడం మొదలైంది. మూడు, నాలుగు రోజుల్లో జూరాల ప్రాజెక్టుకు వచ్చే కృష్ణానది వరద కూడా పెరగనుంది. ఈ నేపథ్యంలో దిగువ జూరాల జల విద్యుత్తు కేంద్రంలో తొలిసారిగా పూర్తిస్థాయిలో విద్యుదుత్పత్తిని చేసేందుకు జెన్‌కో అధికారులు ఏర్పాట్లు చేశారు. అంటే ఎగువ జూరాలలోని ఆరు, దిగువ జూరాలలోని ఆరు చొప్పున మొత్తం 12 టర్బైన్లతో ఉత్పత్తి జరగనుంది.

- న్యూస్‌టుడే, గద్వాల కలెక్టరేట్

జూరాలలోని అన్ని యూనిట్లలో ఈ ఏడాది జులై నుంచే విద్యుదుత్పత్తిని కొనసాగించాలని నిర్ణయించినా వరద రాలేదు. ప్రస్తుతం నదికి వరదొచ్చే పరిస్థితులు కన్పిస్తుండటంతో ఏర్పాట్లు చేస్తున్నారు. జూరాల విద్యుత్తు కేంద్రంలో టర్బైన్లు ఇప్పటికే నమూనా పరీక్షలు పూర్తయి విద్యుదుత్పత్తికి సిద్ధంగా ఉన్నాయి. తర్వాత దిగువ జూరాలను దాటిన వరద ప్రవాహం శ్రీశైలం జలాశయానికి వెళ్తుంది. శ్రీశైలం ప్రాజెక్టులో నీటిమట్టం పెరగగానే శ్రీశైలం భూగర్భ జలవిద్యుదుత్పత్తి కేంద్రంలోని ఆరు టర్బైన్లలో విద్యుదుత్పత్తిని పూర్తిస్థాయిలో చేసేందుకు జెన్‌కో అధికారులు సిద్ధంగా ఉన్నారు. బుధవారం జూరాల ప్రాజెక్టుకు 9,766 క్యూసెక్కుల వరద వస్తోంది. ఆల్మట్టి ప్రాజెక్టు నుంచి 30వేల క్యూసెక్కుల వరదను దిగువకు విడుదల చేస్తున్నారు. భీమా నదిపై ఉన్న ఉజని జలాశయం నుంచి 15,116 క్యూసెక్కుల వరదను విడుదల చేస్తున్నారు. ఈ వరద భీమానది ద్వారా నేరుగా జూరాల ప్రాజెక్టుకు చేరుతుంది. కర్ణాటకలోని నారాయణపూర్ నుంచి భారీ స్థాయిలో నీరు విడుదల అవుతుండటంతో జూరాలకు ఒకటి రెండు రోజుల్లో వరద పెరిగే అవకాశం ఉంది. శని, ఆదివారాల్లో జూరాల, దిగువ జూరాల జలవిద్యుత్తు కేంద్రాల్లో విద్యుదుత్పత్తిని ప్రారంభించే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఆలోగానే వరద ఎక్కువైనా విద్యుదుత్పత్తిని ప్రారంభించనున్నారు. జూరాలలో మరో మూడు టీఎంసీల నీటినిల్వ పెరగగానే విద్యుదుత్పత్తి ద్వారా దిగువకు వరదను వదలనున్నారు.

జూరాల జలవిద్యుత్తు కేంద్రం : జూరాల ప్రాజెక్టు వద్ద 234 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యంతో ఉత్పత్తి కేంద్రాన్ని రూ. 800కోట్లతో ప్రభుత్వం నిర్మించింది. 2002లో ప్రాజెక్టు పనులను ప్రారంభించారు. 2006, 2007, 2008లలో ఒక్కోటి, 2013లో మరో మూడు టర్బైన్లను పూర్తిచేశారు. నాటినుంచి పూర్తిస్థాయిలో విద్యుదుత్పత్తిని ప్రారంభించారు. ఒక్కో టర్బైన్ సామర్థ్యం 39 మెగావాట్లు. ప్రతి రోజు ప్రాజెక్టు ద్వారా 5.6 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తికి అవకాశం ఉంది. ఏటా జూన్ నెలాఖరులోగా నదికి వరద వచ్చేది. 2015 మాత్రం కరవు పరిస్థితులతో నదికి అక్టోబర్ వరకు వరద రాలేదు.

దిగువ జూరాల కేంద్రం : దిగువ జూరాల ప్రాజెక్టుకు 2008 అక్టోబర్‌లో శంకుస్థాపన చేశారు. 240 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యంతో రూ. 1,474 కోట్ల అంచనాతో జలవిద్యుత్తు కేంద్రాన్ని నిర్మించారు. ప్రాజెక్టులో మొదటి యూనిట్ డిసెంబర్ 2013లో అందుబాటులోకి వచ్చింది. 2014 జనవరి 10న 2వ యూనిట్, 2016 జులై 28న 3,4 యూనిట్లు, 2016 సెప్టెంబర్ 6న 5, 6 యూనిట్లను పూర్తిచేశారు. ఒక్కో టర్బైన్ సామర్థ్యం 40 మెగావాట్లు. ఆరు టర్బైన్లు సిద్ధంగా ఉండటంతో ఈ సీజన్‌లో పూర్తి స్థాయిలో విద్యుదుత్పత్తిని చేయాలనే సంకల్పంతో ఏర్పాట్లు సిద్ధంచేశారు. కృష్ణానదికి వరద రాగానే దిగువ జూరాల జలవిద్యుదుత్పత్తి కేంద్రం నుంచి విద్యుత్తు ఉత్పత్తిని ప్రారంభించినా, అధికారికంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ప్రాజెక్టును జాతికి అంకితం చేసే కార్యక్రమాన్ని సెప్టెంబర్‌లో ఏర్పాటు చేయనున్నారు.



జూరాల జల విద్యుత్తు కేంద్రం అంతర్భాగం

శ్రీశైలం ఎడమ వైపు భూగర్భ కేంద్రం : శ్రీశైలం జలాశయం ఎడమ వైపు రూ. 592.60 కోట్లతో భూగర్భ జలవిద్యుదుత్పత్తి కేంద్రాన్ని నిర్మించారు. ఈ ప్రాజెక్టులో ఒక్కో టర్బైన్ సామర్థ్యం 150 మెగావాట్లు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి రోజు 21.6 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. 2009 వరకు అంతకు ముందు అయిదేళ్లలో జులైలోనే విద్యుదుత్పత్తిని చేసేవారు. 2010 నుంచి ఆగస్టులో విద్యుదుత్పత్తిని ప్రారంభిస్తున్నారు. 2015లో విద్యుదుత్పత్తికి సరిపడా వరదలు రాలేదు. ఆ ఏడాది మినహా ఏటా ఆగష్టులోనే విద్యుదుత్పత్తి ప్రారంభమవుతోంది.



ఎప్పుడు వరదొచ్చినా సిద్ధం : కృష్ణానదికి ఎప్పుడు వరదలొచ్చినా విద్యుదుత్పత్తిని ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకున్నాం. దిగువ జూరాలలో ఆరు టర్బైన్లు విద్యుదుత్పత్తికి సిద్ధంగా ఉన్నాయి. వరద రాగానే తొలిసారిగా దిగువ జూరాలలో విద్యుదుత్పత్తిని చేపట్టేలా ఏర్పాట్లు చేశాం. ఆ రెండు ప్రాజెక్టులలో విద్యుదుత్పత్తిని ప్రారంభించాక శ్రీశైలం జలాశయంలో చేరే వరద నీటి మట్టం ఆధారంగా భూగర్భ జలవిద్యుదుత్పత్తి కేంద్రంలో విద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. 2015లో మినహా ఈ దశాబ్దంలో ఏ సంవత్సరంలోనూ వరద రాక ఇంత ఆలస్యం కాలేదు.

- సురేష్, శ్రీశైలం జెన్‌కో చీఫ్ ఇంజినీర్

పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలి : డీఈవో



ఉపాధ్యాయులతో కలిసి స్వచ్ఛభారత్ వీడియోలను చూస్తున్న డీఈవో

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ఉపాధ్యాయులు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి ఆదేశించారు. బుధవారం సర్వశిక్ష అభియాన్ సమావేశ మందిరంలో ఎంపిక చేసిన 87 గ్రామాల పాఠశాలలకు చెందిన ప్రధాన ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లాలో స్వచ్ఛ గ్రామాలుగా మార్చేందుకు 87 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలలు సైతం పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రయత్నించాలని కోరారు. పాఠశాలల్లో కచ్చితంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం చేసుకోవాలని అన్నారు. ఉన్న మూత్రశాలలను పూర్తి స్థాయిలోకి వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. దీనికోసం అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు కచ్చితంగా మూత్రశాలలు వినియోగించడంతోపాటు చేతులు శుభ్రంగా కడుక్కునే విధంగా చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఇంట్లో మూత్రశాల, మరుగుదొడ్డి నిర్మించుకునేవిధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం స్వచ్ఛ భారత్‌లో తీసుకుంటున్న చర్యలపై దృశ్య రూపంలో వీక్షించారు. సమావేశంలో ఏఎంవో హేమచంద్రుడు, సైన్స్ అధికారి శరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యంగా ఉన్న కలెక్టరేట్‌ను తరలించొద్దు



మాట్లాడుతున్న మంత్రి నర్సింహయ్య

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలో 64 మండలాలకు సరిపోయిన కలెక్టరేట్ భవనం ప్రస్తుతం 26 మండలాలకు సరిపోదా.. అని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి నర్సింహ్మయ్య పాలకులు, అధికారులను ప్రశ్నించారు. సౌలభ్యంగా ఉన్న ప్రస్తుత భవనాన్ని పట్టణానికి 7 కి.మీ.ల దూరానికి తరలించి ప్రజలకు అసౌకర్యంగా మారిస్తే మాల మహానాడు తీవ్ర పోరాటానికి దిగుతుందని పేర్కొన్నారు. బుధవారం మహబూబ్‌నగర్‌లోని టీఎన్జీఓ భవనంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాం పరిపాలనలో నిర్మించిన ప్రస్తుత కలెక్టరేట్ భవనం చెక్కు చెదరలేదన్నారు. కలెక్టరేట్ తరలించే యత్నంలో పాలకుల హస్తం ఉందని ఆరోపించారు. రూ.100 కోట్లు కేటాయించి ప్రజాధనాన్ని వృథా చేయడంకంటే అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మంత్రి చెన్నకేశవులు, నర్సింహులు, వెంకట్‌రాములు, శ్యాం, నరేందర్, అజిత్, ఆంజనేయులు, లక్ష్మయ్య, బాలకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

రుబెల్లా టీకాకు సహకరించాలి

- పట్టణ ప్రాంతంలోనే సమస్యలు
- డీఎంహెచ్‌వో డా.హరిశ్చంద్రారెడ్డి

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : జిల్లాలో తొమ్మిది నెలల నుంచి పదిహేను సంవత్సరాలలోపు చిన్నారులందరికి కచ్చితంగా రుబెల్లా టీకా వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరిశ్చంద్రారెడ్డి కోరారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో టీకా వేయడానికి విద్యార్థుల తల్లిదండ్రులు సహకరిస్తున్నారని, పట్టణ ప్రాంతాల్లో మాత్రం కొంతమేర సహకరించడం లేదని చెప్పారు. మదరసాలలో ఈ పరిస్థితి ఉందన్నారు. నిర్వాహకులు ప్రతి చిన్నారికి టీకా వేయించాలని అన్నారు. 4.14 లక్షల మందికి టీకాలు వేయాల్సి ఉండగా 2,48,612 మందికి ఇప్పటి వరకు ఇచ్చామన్నారు. జిల్లా అదనపు వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. రజిని మాట్లాడుతూ.. జిల్లాలోని 1,869 పాఠశాలల్లో 326 బృందాలు టీకాలు అందజేయనున్నాయని అన్నారు. టీకా వేసిన తర్వాత ఎలాంటి ప్రతికూల పరిస్థితులు విద్యార్థుల్లో కనిపించినా తక్షణ వైద్య సేవలు అందించడం జరుగుతుందని చెప్పారు. జిల్లా మాస్‌మీడియా అధికారి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. అపోహలతో పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు టీకాలు వేయించడానికి ముందుకు రావడం లేదని తెలిపారు. సమావేశంలో సర్వైలెన్స్ మెడికల్ అధికారి డా. అశ్విన్‌కుమార్, పీపీ యూనిట్ వైద్యాధికారి డా. రఫీక్, యునిసెఫ్ ప్రతినిధి మొయినొద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాలచారి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవితానికి ప్రాధాన్యం ఇవ్వాలి

ఎస్వీఎస్‌లో ప్రారంభమైన జాతీయ సదస్సు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సొసైటీ కార్యదర్శి కృష్ణారెడ్డి

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని ఎస్వీఎస్ విద్యా సొసైటీ కార్యదర్శి డా. కె. కృష్ణారెడ్డి కోరారు. ఎస్వీఎస్ ఫిజియాలజీ విభాగం, తెలంగాణ ఫిజియాలజీ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. వృద్ధాప్యంలో వచ్చే మానసిక సమస్యలు, శారీరక మార్పులు, వచ్చే అనారోగ్య సమస్యల గురించి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇలాంటి సదస్సులు అందుకు దోహదం చేస్తాయని చెప్పారు. కొత్త విషయాలను తెలుసుకునేందుకు వైద్యులకు, వైద్య విద్యార్థులకు సదస్సులు ఉపయోగపడతాయని అన్నారు. ఎస్వీఎస్ ఆస్పత్రి మెడికల్ డైరెక్టర్ డా. కేజే రెడ్డి మాట్లాడుతూ.. మారుతున్న ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేకపోవడం కారణంగా మనిషి త్వరగా వృద్ధాప్యంలోకి వెళ్లడంతోపాటు అనేక అనారోగ్య సమస్యలను తెచ్చుకుంటున్నాడని అన్నారు. వయసు అదుపు చేయడం సాధ్యం కాదని, కాని వృద్ధాప్యంలో సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేందుకు అవకాశాలు ఉన్నాయని అన్నారు. చరవాణిల వినియోగం, జంక్‌ఫుడ్ వంటి వాటిని పూర్తి స్థాయిలో తగ్గించాలని కోరారు. మితాహారం ద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం తగ్గుతుందని అన్నారు. జోధ్‌పూర్ న్యూరాలజిస్టు డా. ప్రతాప్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఆచార్యులు డా. కొల్లూరు రామయ్య, డా. కృష్ణవేణి మిశ్రా, డా. అనిత, బెంగళూర్ రామయ్య వైద్య కళాశాల ఆచార్యులు డా. వెంకటేశ్, గదగ్ వైద్య కళాశాల ఆచార్యులు డా. రవీంద్రలు వివిధ అంశాలపై సదస్సుకు వచ్చిన వైద్యులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. వృద్ధాప్యంలో ఆరోగ్యంగా ఉండే విషయాలపై శాస్త్రవేత్తలు ఇంకా అధ్యయనాలు చేస్తున్నారని, వాటి ఫలితాలు ప్రజలకు అందితే ప్రయోజనం ఉంటుందని తెలిపారు. అంతకుముందు ఫిజియాలజీ సీనియర్ ఆచార్యులు డా. జయవిక్రమరెడ్డి, డా. కేశవరావు, డా. కుమిదిని మోహన్‌లను సన్మానించారు. అనంతరం సదస్సుకు సంబంధించిన సావనీర్‌ను విడుదల చేశారు. సదస్సుకు పెద్ద సంఖ్యలో వైద్యులు, వైద్య విద్యార్థులు హాజరు కాగా 61 మంది పత్ర సమర్పణ చేసేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ రెసిడెంట్ డైరెక్టర్ రామిరెడ్డి, రాష్ట్ర ఫిజియాలజీ సంఘం అధ్యక్షుడు డా. మహ్మద్ అబ్రార్ హసన్, కార్యనిర్వాహక కార్యదర్శి నర్సింగరావు, ఎస్వీఎస్ కళాశాల డీన్ డా. అనందరామారావు, రీసెర్చ్ డైరెక్టర్ డా. రామేశ్వరుడు, సదస్సు కార్యనిర్వాహక అధ్యక్షురాలు రామేశ్వరిరెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. జోషి, ఎస్వీఎస్ ఆస్పత్రి సీఈవో డా. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితేనే వ్యవసాయాభివృద్ధి

జిల్లా పరిషత్ ఛైర్మన్ బండారి భాస్కర్ ● ఘనంగా సంకల్పంతో సిద్ధి కార్యక్రమం



సమావేశంలో ప్రసంగిస్తున్న జడ్పీ ఛైర్మన్ భాస్కర్, మార్కెట్ల ఛైర్మన్లు, అధికారులు

గద్వాల కలెక్టరేట్, న్యూస్‌టుడే : సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి వ్యవసాయానికి సాగునీటిని అందిస్తేనే వ్యవసాయాభివృద్ధి సాధ్యపడుతుందని జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్ అన్నారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు బుధవారం గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డులో 'సంకల్పంతో సిద్ధి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అందుకే సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టిపెట్టిందని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడం, ఎరువుల కొరత లేకుండా ఏర్పాట్లు చేయడం వల్ల వ్యవసాయ ఉత్పత్తులు పెరిగేందుకు అవకాశం ఉందన్నారు. పొలాల్లో మట్టి నమూనాలను పరీక్షించి ఫలితాలు అందిస్తే రైతులకు నష్టాలు తగ్గటంతోపాటు అధిక దిగుబడులు వస్తాయని పేర్కొన్నారు. మార్కెట్లలో ధరలు లేనప్పుడు అమ్ముకొని నష్టపోకుండా ఉండేందుకు గోదాములను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. గద్వాల మార్కెట్ ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను ఒకేసారి మార్కెట్లకు తేవడం వల్ల గిట్టుబాటు లభించక నష్టపోతున్నారని పేర్కొన్నారు. అందుకే పంటలను ప్రాసెసింగ్ చేయడం ద్వారా లభించే ప్రయోజనాలను రైతులకు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు కిసాన్ సంపద పథకాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. శీతల గిడ్డంగుల నిర్మాణాలను పెద్దఎత్తున చేపట్టనున్నట్లు చెప్పారు. అలంపూర్ మార్కెట్ ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు దేశవ్యాప్తంగా అమ్ముకునే అవకాశం కల్పించేందుకు మార్కెట్లలో ఈనామ్ అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా రైతులతో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి గోవింద్‌నాయక్, ఉద్యానశాఖ జిల్లా అధికారి సోమిరెడ్డి, జిల్లా పశువైద్యాధికారి సూర్యప్రకాష్, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, జిల్లా మత్స్యశాఖ అధికారి మధుసూదన్, వ్యవసాయ అధికారులు, మండలాల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

5న విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై పోటీలు

గద్వాల పట్టణం, న్యూస్‌టుడే : జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల విద్యార్థులకు సెప్టెంబర్ 5న పాఠశాల స్థాయిలో స్వచ్ఛభారత్‌పై పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఈవో వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్కడ ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులను 11న జరిగే జిల్లా స్థాయి పోటీలకు పంపాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభచాటిన వారిని 18న జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు చెప్పారు. 1 నుంచి 5వ తరగతుల విద్యార్థులకు 'నేను కలలు కన్న స్వచ్ఛభారత్' అనే అంశంపై చిత్రలేఖనం, 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 'స్వచ్ఛభారత్ నిర్మాణంలో నా పాత్ర' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు.

నాటిన మొక్కలన్నీ బతకాలి : డీఆర్‌డీవో



అల్వాల్‌పాడులో మొక్కలు నాటుతున్న డీఆర్‌డీవో అనంతరెడ్డి

ధరూర్, న్యూస్‌టుడే : నాటిన ప్రతి మొక్క బతకాలని, అది మానవాళి మనుగడకు జీవం పోయాలని డీఆర్‌డీవో అనంతరెడ్డి అన్నారు. బుధవారం అల్వాల్‌పాడులో నిర్వహించిన హరితహారంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. జిల్లాలో హరితహారం పథకం ముమ్మరంగా సాగుతోందని, మరికొన్ని రోజులపాటు ఇదేవిధంగా వర్షాలు కురిస్తే లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చని తెలిపారు. వర్షాలు నాటిన మొక్కలకు జీవం పోశాయని, ఆ తర్వాత కూడా నీరందించే ప్రయత్నం చేస్తే అన్నీ బతుకుతాయని సూచించారు. పట్టణాల్లో హరితహారం సంపూర్ణం చేయటం కష్టమని, గ్రామీణ ప్రాంతాల్లోనే ఖాళీ స్థలాలు ఎక్కువగా ఉన్నందున ఇక్కడే ఎక్కువ మొక్కలు నాటాలని లక్ష్యం నిర్దేశించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 50 శాతం మొక్కలు నాటినట్లు చెప్పారు. అనంతరం తెలుగోనిపల్లి ఆంజనేయస్వామి దేవాలయంలో డీఆర్‌డీవో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయన వెంట సర్పంచి ప్రతాప్, ఎంపీడీవో నరసింహులు నాయుడు తదితరులు ఉన్నారు.

నిమజ్జనానికి అందరి సహకారం అవసరం



సుంకులమ్మమెట్టు వినాయక మండపం వద్ద డాగ్‌స్క్వాడ్ తనిఖీలు

గద్వాల పట్టణం, న్యూస్‌టుడే : జిల్లాకేంద్రంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి గురువారం సుమారు 200 వరకు వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నందున అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అందరూ సహకరించాలని పట్టణ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. బుధవారం నిమజ్జన బందోబస్తులో భాగంగా ప్రత్యేకంగా డాగ్‌స్క్వాడ్ బృందం గద్వాలకు వచ్చింది. పలు మండపాల వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నదీ అగ్రహారం వద్ద ఉన్న కృష్ణానదిలో నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. భద్రతకు 80 మంది పోలీసులతోపాటు, నీటిలో ప్రమాదవశాత్తు ఎవరైనా మునిగితే కాపాడడానికి 20 మంది గజ ఈతగాళ్లను నియమించామన్నారు. మధ్యాహ్నామే నిమజ్జన ఊరేగింపు ప్రారంభించి అర్ధరాత్రి 12లోగానే పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. యువత ఊరేగింపులో గొడవలకు దిగకుండా సామరస్యంగా ముందుకెళ్లాలని సూచించారు. భారీ వినాయకులను తరలించేవారు విద్యుత్తు తీగలు తగలకుండా వెంట కర్రను తెచ్చుకోవాలన్నారు.

డిజిటల్ తరగతులతో నైపుణ్యాభివృద్ధి

జిల్లా విద్యాధికారి వేణుగోపాల్



మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి వేణుగోపాల్

గద్వాల పట్టణం, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి డిజిటల్ తరగతులు ఎంతో దోహదపడతాయని జిల్లా విద్యాశాఖాధికారి వేణుగోపాల్ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతులను ఆయన ప్రారంభించారు. నిరంతర సమగ్ర మూల్యాంకనం విధానం చక్కగా అర్థం కావడానికి ఈ తరగతులు దోహదపడతాయన్నారు. మున్ముందు అన్ని పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ప్రారంభిస్తామని, ఉపాధ్యాయులు కూడా ఈ విధానంతో నైపుణ్యాలు మెరుగుపరుచుకోవచ్చని పేర్కొన్నారు. ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన జరిగి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. క్లిష్టమైన పాఠ్యాంశాలను కూడా డిజిటల్ విధానంలో సులువుగా అర్థం చేసుకోవడానికి అవకాశముందన్నారు. అనంతరం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి విష్ణు, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి బీఎస్ ఆనంద్, ఎంఈవో ప్రతాప్‌రెడ్డి, జీహెచ్‌ఎమ్ జహీరుద్దీన్, విశ్రాంత ఉపాధ్యాయులు మురళీకృష్ణ, కృష్ణయ్య, వీరవసంతరాయుడు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

గద్వాల పట్టణం : విద్యార్థులను పరీక్షలకు సిద్ధంచేసేలా కాకుండా.. వారిలో నైపుణ్యాలు పెంపొందేలా విద్యాబోధన చేయాలని డీఈవో వేణుగోపాల్ అన్నారు. రెండు నెలలుగా క్వాలిటీ లర్నింగ్ ఇనిషియేటివ్(క్యూఎల్ఐ) కార్యక్రమాన్ని అమలుచేసిన ధరూర్, గట్టు, అయిజ, కేటీదొడ్డి మండలాల ఉపాధ్యాయులతో బుధవారం స్థానిక బాలభవన్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీనెలా ఉపాధ్యాయులు సమావేశమై క్యూఎల్ఐపై సముదాయ ప్రధానోపాధ్యాయులు, రీసోర్స్‌పర్సన్లతో చర్చించాలన్నారు. కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయకుంటే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో కార్యక్రమ రాష్ట్ర సమన్వయకర్త ఈశ్వరయ్య, నోడల్ అధికారి నరేశ్, ఆయా ఎంఈవోలు సురేశ్, గిరిధర్, కొండారెడ్డి, సముదాయ ప్రధానోపాధ్యాయులు మేరమ్మ, నాగరాజు శెట్టి, వెంకటేశ్వర్‌రెడ్డి, నిజాముద్దీన్ పాల్గొన్నారు.